
7th ANNIVERSARY CELEBRATIONS

# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

DOWNLOAD APP
విశ్వంవాయిస్



DOWNLOAD

విశ్వంవాయిస్ మొబైల్ యాప్
ముఖ్య విశేషాలు:
* దేశంలోని 26 ప్రముఖ పట్టణాల వార్తా విశేషాలు
* జ్యోతిష్య సంబంధ వివరాలు మరియు షాపింగ్
* బ్రేకింగ్ న్యూస్ అలర్ట్
* వార్తలు, బిజినెస్, సినిమాలు, క్రీడలు, లైఫ్ స్టైల్,
* ఇ-మెయిల్, ట్విట్టర్, ఫేస్ బుక్ ద్వారా షేర్ చేసుకునే సౌకర్యం


www.viswamvoice.com/download

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 310 | అమలాపురం | ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ | శనివారం | 29 | జూన్ | 2024 | పేజీలు : 12 | వెల : 2/-

## జగన్ అహంకారం...
# బాబుకు వరం!





**ఏపీ తాజా మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ పెట్టుకున్న ఆశలు.. కొనుక్కున్న కార్లు.. కట్టుకున్న కోటలు ఇప్పుడు కూటమి సర్కారు పరమయ్యాయి. విశాఖపట్నంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతం రుషికొండను తొలిచేసి.. పర్యాటక శాఖ నిధులు 500 కోట్ల రూపాయలు వెచ్చించి మరీ.. భారీ కోటను కట్టించుకున్నారు. అదిరిపోయే హంగులు సమకూర్చుకున్నారు. ఇటాలియన్ మార్బుల్స్ సహా.. సకల సౌకర్యాలు ఏర్పాటు చేసుకున్నారు. అయితే.. ఆ ముచ్చట జగన్‌కు తీరలేదు. పైగా బాబుకు వరమైంది.**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** మరోసారి అదికారం ఖాయమని..అందుకే ఎన్నికలకు ముందు.. వీటిని నిర్మించుకున్నారు. ఈసారి ప్రమాణ స్వీకారం విశాఖ నుంచే నని తేల్చి చెప్పారు. ఆయన నిజంగానే సీఎం అయి ఉంటే విశాఖలో కట్టించుకున్న కోట నుంచే పాలన సాగించి ఉండేవారు. కానీ, ప్రజాతీర్పు కారణంగా కోట ఆశలు కూలిపోయి **మిగతా 2లో..**

## సమీక్షల్లో జనసేనాని
# పవన్ మార్క్!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన జనసేన అధినేత పవన్ కల్యాణ్.. వచ్చీ రావడంతో తనదైన మార్కు చూపిస్తున్నారు. వరుసగా తనకు కేటాయించిన శాఖలపై సమీక్షలు చేస్తున్నారు. ఆయా శాఖల తీరు తెన్నులు.. అధికారుల పనితీరు.. వంటి వాటిని ఆయన అంచనా వేసుకుంటున్నారు. ఇదేసమ యంలో తనకు కేటాయించిన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖల్లో ఉన్న నిధులను కూడా ఆరాతీస్తున్నారు. దీంతో అధికారులు ఆయా వివరాలు వెల్లడిస్తున్నారు. తాజాగా అందిన వివరాల ప్రకారం.. పంచాయతీరాజ్ నిధులను పంచాయతీలకు ఇవ్వలేదని తేలింది. అదేవిధంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌కు వచ్చిన 2000 కోట్ల రూపాయల నిధులు కూడా సక్రమంగా విని యోగించుకోలేదని తెలిసింది. పైగా **మిగతా 2లో..**

## రవి అస్తమించని సామ్రాజ్యంలో
# గెలుపెవరిది?



**బ్రిటన్ :** రవి అస్తమించని సామ్రాజ్యంగా బ్రిటన్‌కు పేరు. మనదేశాన్ని 200 ఏళ్లకు పైగా పరిపాలించిన ఆ దేశానికి ఇప్పుడు ఒక భారతీయుడు రిషి సునాక్ ప్రధానమంత్రిగా ఉన్న సంగతి తెలిసిందే. మనదేశంలో మాదిరిగానే ప్రధానికే బ్రిటన్ లో కీలక అధికారాలు ఉంటాయి. ఈ నేపథ్యంలో త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో తన పార్టీ కన్జర్వేటివ్ పార్టీని రిషి సునాక్ గెలిపించాల్సిన బృహత్తర బాధ్యత ఆయనపై ఉంది. అయితే అదంత సులువు కాదన్నట్టు పరిణామాలు జరుగుతున్నాయి. మళ్లీ ఎన్నికల్లో గెలుపొంది బ్రిటన్ ప్రధాని పదవిని చేపట్టడంలో రిషి సునాక్ కు పలు అడ్డంకులు ఎదురవుతున్నాయని అంటున్నారు. గత **మిగతా 2లో..**

# విడదల రజనీకి రైతుల షాక్!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో తాజాగా ఓ అరుదైన ఘటన తెరపైకి వచ్చింది. రజనీ మంత్రిగా ఉన్నప్పుడు ఆమె అనుచరులు.. తమ వద్ద నుంచి గుంజుకున్న కమిషన్ సొమ్మును కక్కించారు రైతులు! ఇప్పుడు ఈ విషయం ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. అసలు ఏమి జరిగింది.. ఎంత వెనక్కి వచ్చింది.. ఎలా వచ్చింది.. ఈ వ్యవహారం అంతా ఎలా జరిగిందనేది ఇప్పుడు చూద్దాం...! అవును... రాష్ట్రవ్యాప్తంగా పలు వైసీపీ **మిగతా 2లో..**

# బీజేపీలోకి వైసీపీ ఎంపీలు!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** గతకొన్ని రోజులుగా ఏపీ రాజకీయాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... వైసీపీ నుంచి గెలిచిన నలుగురు లోక్ సభ ఎంపీలు బీజేపీలో వెళ్తారాని, ఈ మేరకు ఆ పార్టీ పెద్దలతో చర్చలు నడుస్తున్నా యని అన్ కండిషనల్‌గా కాషాయం కండువా కప్పుకోవడానికి వైసీపీ ఎంపీలు రెడీ అయిపోయారనే ప్రచారం బలంగా జరిగింది. ఈ **మిగతా 2లో..**

# ఎంప్లాయీ ఫ్రెండ్లీగా ఏపీ సర్కార్!




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలోని చంద్రబాబు ప్రభుత్వం ఉద్యోగుల ఫ్రెండ్లీ సర్కారుగా అడుగులు వేస్తోంది. రాష్ట్రాన్ని వచ్చే ఐదేళ్ల పాటు వడివడిగా అడుగులు వేయించాలని భావిస్తున్న ముఖ్యమంత్రి.. ఈ క్రమంలో ఉద్యోగుల పాత్రను తనదైన శైలిలో వినియోగించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనిలో భాగంగా వారికి పెండింగులో ఉన్న సమస్యల పరిష్కారంపైనా చంద్రబాబు దృష్టి పెట్టారు. ముఖ్యంగా ప్రతి నెలా 1వ తేదీనే జీతాలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. గత జగన్ సర్కారు.. వేతనాలు ఎప్పుడు ఇస్తుందో తెలియని పరిస్థితి నెలకొన్న **మిగతా 2లో..**

# సభలు-సంప్రదాయాలు



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజకీయ నేతలను ప్రజలు మార్చారు. తాజాగా జరిగిన ఎన్నికల్లో ఎవరికి ఎన్ని సీట్లు ఇవ్వాలో అన్ని సీట్లు ఇచ్చారు. ఎవరిని ఎక్క డ కూర్చోబెట్టాలో అక్కడే కూర్చోబెట్టారు. మార్పు వచ్చింది. అయితే.. ఈ మార్పు నాయకుల్లో రాలేదు. సభల్లోనూ రాలేదు. తాజాగా జరుగుతున్న పార్లమెంటు సమావేశాలు .. మరోసారి పాత వాసనల కంపే కొట్టాయి. అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం.. పట్టు-బెట్టు అలానే కొనసాగింది. ఎవరూ తగ్గలేదు. దీంతో పార్లమెంటు ఉభయ సభలూ వాయిదా పడ్డాయి. లోక్‌సభ ఐదోరోజైన శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైంది. ఈ క్రమంలో ప్రభుత్వ పక్షం.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశ పెట్టింది. అయితే.. విపక్ష సభ్యులు మాత్రం నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై చర్చకు పట్టుబట్టారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా విద్యార్థుల **మిగతా 2లో..**




## పాలస్తీనా ఎఫెక్ట్ ఓవైసీ ఇంటిపై దాడి

2

# ఏపీలో అన్న క్యాంటీన్ల 'పేరు' మార్పు!?

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం దూకుడుగా ముందుకు సాగుతోంది. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన పలు హామీలను అమలు చేసేందుకు వ్యూహాత్మకంగా, ప్రణాళికా బద్ధంగా సాగుతోంది. ఇప్పటికే జూలై 1వ తేదీ నుంచి సామాజిక భద్రతా పింఛన్లను పెంచుతున్న విషయం తెలిసిందే. ఇక, మరో కీలకమైన టీడీపీ పార్టీ పరంగా చూసుకుంటే.. మరింత గ్రాఫ్ పెంచేదైన.. అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసేదిశగా చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా సెప్టెంబరు 21వ తేదీనే.. ఒకే సారి రాష్ట్ర వ్యాప్తంగా 203 క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని సర్కారు నిర్ణయించింది. ఈ మేరకు పురపాలక శాఖ **మిగతా 2లో..**




## న్యూయార్క్‌లో
# టీడీపీ-జనసేన గోల

TDP JANA SENA

**న్యూయార్క్ :** ఇటీవల న్యూయార్క్‌లో టీడీపీ గెలుపు సంబరాలు జరిగాయి. వాటిని టీడీపీ సానుభూతిపరులు పెద్ద ఎత్తున నిర్వహించారు. వారికి చెందిన ఆర్గనైజేషన్ ద్వారా చేశారు. ఆ సంఘంలో ఎక్కువగా టీడీపీకి చెందిన సామాజిక వర్గం వారే ఉంటారు. ఈ కార్యక్రమం బాగానే జరిగింది. అయితే ఆ కార్యక్రమంలో కొందరు మాట్లాడుతూ టీడీపీ కూటమి ఏపీలో అధికారంలోకి వచ్చింది **మిగతా 2లో..**

# తాజా నివేదిక.. భారత్ ధని"కుల" దేశం!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** భారతదేశంలో ఆర్థిక అసమానతలు గణనీయంగా పెరుగుతున్నాయనే మాట ఎప్పటినుంచో వినిపిస్తున్న సంగతి తెలిసిందే. సంపద అంతా అతితక్కువ మంది చేతుల్లోనే ఉంటుందని.. ఫలితంగా ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరుగుతున్నాయని అంటారు. ఈ సమయంలో ఈ అభిప్రాయానికి బలం చేకూరుస్తూ వరల్డ్ ఇన్ ఈక్వాలిటీ ల్యాబ్ తాజాగా ఒక నివేదిక విడుదల చేసింది. సంపద అంతా అగ్రకులాల చేతుల్లోనే ఉన్నట్లు తెలిపింది. అవును... భారత్ లో ఆర్థిక అసమానతలు గణనీయంగా పెరిగాయని చెబుతూ వరల్డ్ ఇన్ ఈక్వాలిటీ ల్యాబ్ ఒక నివేదిక విడుదల చేసింది. ఇందులో భాగంగా.. దేశంలోని బిలియనీర్ సంపదలో సుమారు 90శాతం అగ్రకులాల చేతుల్లోనే కేంద్రీకృతమైందని తెలిపింది. ఇదే క్రమంలో... అంపద పంపిణీకి సంబంధించిన అంశాలను వివరించింది. దేశంలోని బిలియనీర్ల సంపదలో సుమారు 88.4 శాతం అగ్రకులాల మధ్య కేంద్రీకృతమై ఉందని.. అత్యంత అణగారిన వర్గాలలో షెడ్యూల్ తెగలకు (ఎస్టీ) చెందినవారు సంపన్న భారతీయులలో లేరని నివేదిక డేటా వివరణాత్మక విశ్లేషణను అందిస్తోంది. 2018 - 19 ఆల్ ఇండియా డెట్ అండ్ ఇన్వెస్ట్మెంట్ సర్వే ప్రకారం జాతీయ సంపదలో అగ్రవర్ణాల వాటా **మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

## బాబుకు వరం!

అది కాస్తా.. బాబు సర్కారు పరం అయిపోయింది. దీనిని చంద్రబాబు సర్కారు రేపు వినియోగించుకోనుంది. అంటే.. జగన్ ముచ్చట చంద్రబాబుకు వరంగా మారిందన్నమాట. ఇక, ఎన్నికలకు ముందు జగన్.. దాదాపు 20 కోట్ల రూపాయలు ఖర్చు చేయించి ఆర్టీసీతో ప్రత్యేక బస్సును కొనుగోలు చేయించారు. ఇది సువిశాలమైన రైలు బోగీ అంత ఉంటుంది. పైగా.. బుల్లెట్ ప్రూఫ్‌తో పాటు.. లోపలే కాన్ఫరెన్స్ హాలు.. పడక, బాత్ రూం.. భోజనం చేసే డైనింగ్ సదుపాయం వంటివి ఉన్నాయి. ఇంత ఖరీదైన బస్సులోనే జగన్ ఎన్నికలకు ముందు ప్రచారం చేశారు. కట్ చేస్తే.. అధికారం కోల్పోయిన దరిమిలా.. ఇప్పుడు అదే బస్సు.. తాజా సీఎం చంద్రబాబుకు వరమైంది. మరో కీలక విషయం.. జగన్ హయాంలో ప్రత్యేకంగా రూ. కోట్లు ఖర్చు చేసిన బుల్లెట్ ప్రూఫ్ కాన్వాయ్‌ను కొనుగోలు చేశారు. వాటిలోనే ఆయన ప్రయాణించారు. అయితే.. అంత ముచ్చటపడి కొనుగోలు చేసినా.. ఆ ముచ్చట కూడా మిగల్లేదు. ఇప్పుడు సర్కారు మారడంతో.. కొత్తగా ఏర్పడిన చంద్రబాబు ప్రభుత్వం ఈ బుల్లెట్ ప్రూఫ్ కార్లను డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు పంచేసింది. ఈ కార్లలో కొన్నింటిని పవన్ కాన్వాయ్‌గా వినియోగించనున్నారు. సో.. ఇదీ కాల మహిమ అంటే..!

హుందాతనమా? ఇవేం సంకేతాలు చంద్రబాబు?

చట్టానికి అతీతులు ఎవరూ ఉండరు. నిబంధనలకు లోబడి మాత్రమే పని చేయాలి. ప్రతి ఉద్యోగికి ఇది వర్తిస్తుంది. అందుకు భిన్నంగా తమ చేతిలోని అధికారాన్ని వ్యక్తిగత ఇష్టాయిష్టాలకు అనుగుణంగా.. భావోద్వేగాలకు లోబడి పని చేస్తే ఏమవుతుంది? అధికారంలో ఉన్న వారికి అనుగుణంగా.. వారికి నచ్చినట్లుగా పని చేస్తే కీలక శాఖలకు తాము అధిపతులవుతామన్న ఉద్దేశంతో కట్టుదాటి ప్రవర్తించే అధికారుల విషయంలో హుందాతనంతో వ్యవహరించాలా? వ్యవస్థల్ని భ్రష్టు పట్టించిన వారి పట్ల అపారమైన కరుణ.. జాలి ప్రదర్శించాలా? జగన్ ప్రభుత్వంలో నాటి పెద్దల మాటలకు వెనుకా ముందు చూడకుండా తల ఊపేస్తూ.. ఇష్టారాజ్యంగా వ్యవహరించిన ఉన్నత అధికారుల్లో అప్పటి సీఎస్‌గా వ్యవహరించిన జవహర్ రెడ్డి ఒకరు. ఆ మాటకు వస్తే సీనియర్ ఐఏఎస్ లు.. ఐపీఎస్ లు చాలా మందే ఉన్నారు. వారి కారణంగా.. చంద్రబాబుతో సహా విపక్ష నేతలు చాలామందే తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలా వ్యవహరిస్తారంటూ గొంతెత్తి అరిచినా.. వారి అరుపుల్ని పట్టించుకున్న నాథుడే లేని పరిస్థితి. అలాంటి అధికారుల విషయంలో తమ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత వారు చేసిన తప్పులకు మూల్యం చెల్లించాల్సి ఉంటుందన్న విషయాన్ని చంద్రబాబు పలుమార్లు హెచ్చరికలు జారీ చేశారు. ఆయన కుమారుడు లోకేశ్ అయితే ఏకంగా రెడ్ బుక్ చూపించి.. అందులో పేర్లు రాస్తున్నట్లుగా పేర్కొన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ సైతం వార్నింగులు ఇవ్వటం తెలిసిందే. కట్ చేస్తే.. ఎన్నికల్లో ఘన విజయాన్ని సాధించిన టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. వివాదాస్పదంగా వ్యవహరించిన కొందరు సీనియర్ అధికారులకు పోస్టింగులు ఇవ్వకుండా చేసింది. దీన్ని ఎవరూ తప్పు పట్టరు. గీత దాటి వ్యవహరించిన వారి మీద చర్యలు తప్పేం కాదు. కానీ.. అంతలోనే అపారమైన కరుణను ప్రదర్శిస్తూ.. దానికి హుందాతనం పేరుతో పోస్టింగులు ఇవ్వటం సరైన పద్ధతేనా? అన్నది ప్రశ్న. ఈ నెలలో రిటైర్ అయ్యే సీనియర్ ఐఏఎస్ అధికారులైన ఇద్దరికి తాజాగా పోస్టింగులు ఇచ్చింది చంద్రబాబు ప్రభుత్వం. వారిలో ఒకరు మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి కాగా మరొకరు పూనం మాలకొండయ్య. మరో మూడు నాలుగు రోజుల్లో రిటైర్ అయ్యే వారికి సాంత్వన కలిగిస్తూ పోస్టింగ్ ఇచ్చింది చంద్రబాబు సర్కారు. దీనికి హుందాతనం పేరును పెట్టింది. ఒకవేళ హుందాతనమే అనుకుందాం. మరి.. నిబంధనలకు తిలోదకాలు ఇచ్చిన వారిని వదిలేస్తే.. మిగిలిన వారికి ఎలాంటి సంకేతాలు ఇచ్చినట్లు? ఎన్నికల్లో విజయం సాధించి.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేవారు కాబట్టి సరే. ఒకవేళ.. పవర్ రాలేదనుకుందాం. ప్రతిపక్షంలో ఉండిపోయి ఉంటే.. ఇదే జవహర్ రెడ్డి సీఎస్ గా వ్యవహరిస్తూ..చంద్రబాబు అండ్ కో పట్ల హుందాతనాన్ని ప్రదర్శించేవారా? ఆ రోజున ఆయన చేష్టలకు చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేస్తూ ఘాటు విమర్శలు చేయకుండా ఉండేవారా? మొత్తంగా చెప్పేదేమంటే.. తప్పు చేసినోళ్లు ఎవరైనా.. ఏ స్థాయిలో ఉన్నప్పటికి అందుకు తగ్గ శిక్ష తప్పనిసరి. లేదంటే.. వ్యవస్థలో కీలకంగా వ్యవహరించే వారికి భయం ఎప్పుడు కలుగుతుంది. అత్యుత్తమ స్థానాల్లో ఉన్న వారెవరూ వ్యవస్థలకు మాత్రమే తాము విధేయులం తప్పించి వ్యక్తులకు కాదన్న విషయాన్ని చాటి చెప్పాలి కదా? ఒక ప్రభుత్వంలో కీలక పదవుల కోసం వారు చెప్పినట్లుగా నడిచి.. వ్యవస్థలు భ్రష్టు పట్టేలా చేయటం.. అలాంటి వారిని హుందాతనం పేరుతో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవహరించటం చేతకానితనంగా ఉండదా? ఎవరి దాకానో ఎందుకు సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెకంటేశ్వరరావు పోస్టిగ్ విషయంలో అప్పటి సీఎస్ జవహర్ రెడ్డి ఎలా వ్యవహరించారు? ఆయన్ను ఎంతలా వేధింపులకు గురి చేశారు? పట్టుదలతో.. పట్టువదలని విక్రమార్కుడి మాదిరి కోర్టుల్లో ఫైట్ చేసి ఫైట్ చేసి చివరకు చివరి రోజున పోస్టింగ్ పొందారు. అంతేనా.. ఎన్నికల్లో లబ్ధి కోసం నాటి విపక్షాన్ని బద్నాం చేయటానికి ఫించన్ల పంపిణీలో పెద్ద వయస్కుల్ని ఎర్రటి ఎండలో రోడ్ల మీదకు వచ్చేలా చేశారు. ఆ క్రమంలో కొందరు చనిపోయారంటూ అప్పటి ప్రభుత్వం ఇదే చంద్రబాబు అండ్ కో మీద తీవ్ర ఆరోపణలు చేసింది. ఆ మరకలు తప్పన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయటానికి ఎంతలా శ్రమించాల్సి వచ్చింది. విజయంతో నాటి వేదనల్ని మర్చిపోలేం కదా? అలా అని.. వేధింపులకు గురి చేయండి.. వ్యక్తిగతంగా టార్గెట్ చేయండన్న చెత్తమాటలు ఇక్కడ చెప్పటం మా ఉద్దేశం ఎంతమాత్రం కాదు. వ్యవస్థల్లో కీలకంగా వ్యవహరించే వారికి ఒకలాంటి భయం.. దానికి మించిన నిబంధనలను మాత్రమే పాటించాలన్న భక్తి ఉండాలి. రిటైర్ అయ్యే మూడు.. నాలుగు రోజుల ముందు పోస్టింగ్ (పోస్టింగ్ లేని జవహర్ రెడ్డికి ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా, వెయిటింగ్ లో ఉన్న పూనం మాలకొండయ్యకు సాధారణ పరిపాలన శాఖలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియామకం) ఇవ్వటం ద్వారా చంద్రబాబు ప్రభుత్వం పెద్దరికాన్ని ప్రదర్శించింది.

## పవన్ మార్క్ !

ప్రస్తుతం రూ.7 కోట్ల వరకు మాత్రమే నిధులు ఉన్నాయని అధికారులు గణాంకాలతో సహా వివరించారు. ఇక, అటవీ శాఖ విషయానికి వస్తే.. ఎర్ర చందనం వ్యవహారంపై ఎటూ తేలలేదు. దీంతో దీనిని పక్కన పెట్టారు. అయితే.. సమీక్షల ద్వారా.. పవన్ ఏం తేలుస్తున్నారు? ఎలాంటి కార్యాచరణతో ముందుకు వెళ్తారన్నది ఇప్పుడు ప్రశ్న. ఎందుకంటే.. సమీక్షలు చేయడం వరకు ఇబ్బంది లేదు. కానీ, ఇక నుంచి అడుగులు పడడమే కీలకం. ప్రస్తుతం కేంద్రం ఇస్తున్న గ్రాంట్లను దాదాపు కోత పెట్టారు. దీంతో రాష్ట్రమే కొన్ని శాఖల వ్యవహారాల్లో సొంతగా నిధులు సమకూర్చుకునే పరిస్థితి ఉంది. దీంతో ఇబ్బందులు రావడం.. తద్వారా.. గ్రాంటుగా ఇచ్చిన కొంత మేరకు నిధులను కూడా.. సంక్షేమానికి ఖర్చు చేయడం కామన్ అయింది. దీనిని అరికట్టి.. అంటే.. ఆయా శాఖలకు కేటాయించిన నిధులను వాటికే ఖర్చు చేయాలన్న ప్రతిపాదన ప్రకారం ముందుకు సాగాలంటే.. మరింత ఎక్కువగా కష్టపడాలి. నిధుల సమీకరణకు ప్రయత్నం చేయా లి. అదేసమయంలో సంక్షేమానికి ఇస్తున్న నిధులతోనే సరిపోతున్న రాష్ట్ర ఖజానాను పుంజుకునేలా చేయాల్సిన అవసరం కూడా ఉంది. ఇవన్నీ..ఇప్పటికిప్పుడు సాధ్యమేనా? అనేది ప్రశ్న. సో.. ఎలా చూసుకున్నా.. పవన్ తలకు మించిన భారం ఎత్తుకున్నారని అంటున్నారు పరిశీలకులు.

## గెలుపెవరిది?

కొన్నాళ్లుగా సాగుతున్న ఎన్నికల ప్రచారంరలో రిషి సునాక్ తప్పటడుగులు వేశారని విశ్లేషకులు అంటున్నారు. ఈసారి జూలై 4న ఎన్నికలు జరుగతాయని పందెం కాసిన కన్జర్వేటివ్ పార్టీ అభ్యర్థులను రిషి సునాక్ సస్పెండ్ చేయడం హాట్ టాపిక్ గా మారింది. అలాగే జూన్ 6న ఫ్రాన్స్ లోని నార్మండీలో జరిగిన డి%-%డే ఉత్సవ కార్యక్రమం నుంచి త్వరగా వెళ్లిపోవడం కూడా రిషి సునాక్ కు ఇబ్బందిగా మారింది. బ్రిటన్ ప్రధాని చర్య అమరవీరుల త్యాగాలను అగౌరవపరచడమేనని విమర్శలు చుట్టుముట్టాయి. ఈ విషయంలో రిషి సునాక్ క్షమాపణ చెప్పినా ప్రయోజనం దక్కలేదు. ఇంకో ముఖ్య అంశం... ఇప్పటిదాకా జరిగిన సర్వేలు, పోల్స్ అన్నీ కూడా కన్జర్వేటివ్ పార్టీకి వ్యతిరేకంగా ఉన్నాయి. రిషి సు నాక్ తోపాటు, పార్టీకి ప్రజాభిమానం తగ్గిపోయిందని సర్వేలు చెబుతున్నాయి. మరోవైపు గత 14 ఏళ్ల నుంచి బ్రిటన్ లో కన్జర్వేటివ్ పార్టీనే అధికారంలో ఉంది. దీంతో లేబర్ పార్టీ ఈసారి ఎలాగైనా గెలుపు సాధించి అధికారంలోకి రావాలని ఉవ్విళ్లూరుతోంది. బ్రిటన్ లో ఆర్థిక మాంద్యం, అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఐదో స్థానంలో ఉన్న ర్యాంకును పోగొట్టుకుని ఆరో స్థానానికి పడిపోవడం, బ్రెగ్జిట్ నుంచి తప్పుకోవడం, యూరోపియన్ యూనియన్ తో సమస్యలు, రష్యా %-% ఉక్రెయన్ యుద్ధానికి సంబంధించి రష్యాతో ఉన్న పేచీలు, వలసలను భారీ తగ్గించాలని నిర్ణయించడం.. ఇలా ఒకటి రెండు కాదు.. చాలా సమస్యలు రిషి సునాక్ ను చుట్టుముడుతున్నాయి. ఈ నేపథ్యంలో 14 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కన్జర్వేటివ్ పార్టీ ఎన్నికల్లో ఓడిపోతుందని సర్వేలు ఢంకా బజాయిస్తున్నాయి. ఎంపీగా సునాక్ కు కూడా ఓటమి తప్పదనే వారూ ఉన్నారు. మరోవైపు అధికారమే లక్ష్యంగా లేబర్ పార్టీ చాప కింద నీరులా తన పని తాను చేసుకుంటూ పోతోంది. 14 ఏళ్ల కన్జర్వేటివ్ పార్టీ పాలన తర్వాత ప్రభుత్వంలో మార్పు కోసం బ్రిటీషర్లు తహతహలాడుతున్నారని అంటున్నారు. అయితే లేబర్ పార్టీ ప్రణాళికలు అంతగా గొప్ప లేకపోవడం బ్రిటిషర్లను కొంత నిరుత్సాహపరుస్తోంది ఇక ప్రధానిగా ఇప్పటికీ 72 శాతం మంది రిషి సునాక్ కే మద్దతు పలుకుతున్నారు. 51 శాతం మంది లేబర్ పార్టీ నాయకుడు కీర్ స్టారమర్ పై ఆసక్తి చూపుతున్నారు. కన్జర్వేటివ్ పార్టీ తరఫున గతంలో విన్‌స్టన్ చర్చిల్, మార్గరెట్ థాచర్, బోరిస్ జాన్సన్ ప్రధానులుగా పనిచేశారు. ఆ పార్టీ 1906లో సాధించిన 141 సీట్ల కంటే ఈసారి తక్కువ సీట్లే గెలుస్తుందని అనేక సర్వేలు తేల్చిచెబుతున్నాయి. 1834లో కన్జర్వేటివ్ పార్టీ ఏర్పడ్డాక ఇదే దారుణ ఫలితమవుతుందని స్పష్టం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రిషి సునాక్ రికార్డులను తిరగరాయగలరా? లేక చరిత్రలో కలిసిపోతారా అనేది త్వరలోనే తేలనుంది.

## టీడీపీ-జనసేన గోల

అంటే ఆ క్రెడిట్ పూర్తిగా పవన్ కళ్యాణ్ దే అన్నట్లుగా మాట్లాడార అని టాక్. దాంతో టీడీపీ సామాజిక వర్గానికి చెందిన వారు వెంటేనే దీన్ని ఖండించారు అని అంటున్నారు. చంద్రబాబు విజన్ ఆయన వ్యూహాలు వల్లనే ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిందని వారు గట్టిగానే వాదించారుట. అయితే ఈ రచ్చ అక్కడితో ఆగలేదు. పవన్ కళ్యాణ్ కరడు కట్టిన అభిమాని అయితే పూర్తిగా లెక్కలు వేసి మరీ అంతా చూపించారుట. ఓటు షేర్ ఏ వైపు నుంచి ఏ వైపు మళ్లింది అన్నది ఆయన టేబుల్ వేసి ఫుల్ క్లారిటీతో చూపించడంతో పాటు పవన్ వల్లే ఇదంతా అని తన వాదనకు బలం చేకూర్చే ప్రయత్నం చేశారని టాక్ అయితే ఈ లెక్కలను అన్నింటినీ కొట్టి పారేస్తూ టీడీపీ వారు ఎక్కడా ఒప్పుకోలేదని అంటున్నారు. అంతే కాదు చంద్రబాబు వల్లనే కూటమి అధికారంలోకి వచ్చిందని చెప్పడంతో రభస ఒక చిన్నపాటి లెవెల్ లో సాగింది అని అంటున్నారు. అయితే ఆ ఆర్గనైజేషన్ లో టీడీపీ సామాజిక వర్గానికి చెందిన వారే ఎక్కువగా ఉండటంతో వారి మాటే చెల్లుబాటు అవుతుందని అంటున్నారు. జనసేనకు సంబంధించిన సామాజిక వర్గానికి చెందిన వారు ఆ సంఘంలో చాలా తక్కువ మంది ఉన్నారు కాబట్టి వారి మాటలు వినపడకుండా చేస్తున్నారు అని అంటున్నారు. ఈ ఇద్దరినీ చూసిన మిగిలిన సామాజిక వర్గాల వారి విశ్లేషణ అయితే ఇలాగే ఉంది మరి. అయితే ఏపీ ప్రజలు మార్పు కోరుకున్నారు కాబట్టే వైసీపీ ఓటమి పాలు అయింది. అదే సమయంలో చంద్రబాబు పవన్ కష్టాన్ని ఎవరూ తక్కువ చేయాల్సిన అవసరం లేదు అని పెద్ద మనుషులు అయిన వారు అంటున్నారు. ఈ కులాల గొడవ ఏంది అని కూడా వారు విసుక్కుంటున్నారుట. ఇక ఈ సంఘంలో ఉన్న వారు అంతా అత్యధిక విద్యను అభ్యసించిన విద్యావంతులు. అంతే కాదు ఎక్కువ మంది డాక్టర్లు కూడా ఉన్నారుట. అయినా సరే ఈ కులాల గోల ఏంటి అని అంటున్నారుట. ఈ కులాల లొల్లి అవసరమా అని ప్రశ్నిస్తున్న వారూ ఉన్నారు. అంతా వేరే దేశానికి వచ్చి బతుకుతూ కూడా కులాల జాడ్యాన్ని వదిలించుకోకపోతే ఎలా అని ప్రశ్నిస్తున్న వారూ ఉన్నారు. ఒక తెలుగు ఆర్గనైజేషన్ వాళ్ళను పిలిచి వారికి టీడీపీ కండువాలు వేస్తూంటే వారు రిజెక్ట్ చేశారు అని అంటున్నారు. కండువాలు కాదు ప్రభుత్వం బాగా పనిచేయాలన్నదే తమ భావన అని వారు అంటున్నారుట. తాము రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర శ్రేయస్సు కోసం పనిచేస్తూంటే ఈ పార్టీ కండువాలు ఏంటి అని చాలా మంది పెద్దలు చికాకు పడినట్లుగా తెలుస్తోంది. అయినా ఏపీలో ప్రభుత్వం వచ్చింది. అయిదేళ్ళ పాటు పనిచేయడానికి మాండేట్ ఇచ్చారు. ఇక క్రెడిట్ ఎవరిది అంటే అది రాజకీయ పార్టీలు చూసుకుంటాయి. అయినా ఎవరు కలసినా విడిపోయినా ప్రజలు తీర్పు ఇవ్వాలనుకుని ఇచ్చారు కాబట్టి వారిదే క్రెడిట్ అని అంటున్నారు. అలాంటిది ఎన్నికలు ముగిసాక ప్రభుత్వాలు బాగా పనిచేయాలని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలని ఏపీ అక్షర క్రమంలో ముందుకు సాగాలని కోరుకోవాలి. కానీ ఈ రకంగా కులాల సంకుల సమరం దేశం కాని దేశంలో అవసరమా అన్న ప్రశ్నలు కూడా మేధావులు వేస్తున్నారు. కులాలు లేని సమాజం కోరుకోవాలి. మనిషి ఆ ఊబి నుంచి బయటకు వచ్చి విశాలమైన ప్రపంచంలోకి అడుగుపెట్టాక కూడా ఇంకా కులాల సంకెళ్ళు తగిలించుకోవడం వల్ల తాను తగ్గిపోతున్నాను అని ఎందుకు భావించడం లేదు అంటున్నారు. అంతే కాదు తాము అభిమానిస్తున్న పార్టీని కూడా ఇతర వర్గాల నుంచి కావాలని దూరం చేస్తున్నామన్న ఆలోచన కూడా లేకపోతే ఎలా అని అంటున్నారు. ఏ రాజకీయ పార్టీ గెలిచినా అన్ని వర్గాల అండదండలు ఉంటేనే సాధ్యపడుతుంది అన్నది కూడా అంతా గుర్తెరగాలి అని అంటున్నారు.

## విడదల రజనీకి రైతుల షాక్ !

కార్యాలయాలు అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ నిర్మాణాలంటూ అధికారులు నోటీసులిస్తున్న సంగతి తెలిసిందే. మరోపక్క చిలకలూరిపేటకు చెందిన మాజీమంత్రి విడదల రజనీ అనుచరులు తమను మోసం చేసి, అక్రమంగా డబ్బులు దండుకున్నారని పలువురు రైతులు ఆరోపించారు! ఈ క్రమంలోనే సుమారు. రూ.1.16 కోట్లు కమిషన్ గా తీసుకున్నట్లు చెబుతున్నారు. ఈ క్రమంలో రైతులంతా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆ డబ్బులు వసూలు చేశారు. దీంతో... చిలకలూరిపేట మండలంలోని పసుమర్రు గ్రామంలో రజనీ అనుచరులు రైతుల వద్ద కమిషన్ గా తీసుకున్న డబ్బును వెనక్కి ఇచ్చేశారని తెలుస్తుంది. ఈ మేరకు చిలకలూరిపేట మున్సిపల్ కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, రైతు నాయకుడు గడిపూడి దశరథ రామయ్యలు ఈ విషయంపై క్లారిటీ ఇచ్చారు! ఇందులో భాగంగా... పసుమర్రు గ్రామానికి సమీపంలో ఉన్న గుదేవారిపాలెంలో సుమారు 200 ఎకరాల భూమిలో జగనన్న కాలనీల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో రజనీ మంత్రిగా ఉన్న సమయంలో సుమారు 150 ఎకరాల భూసేకరణకు ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలోనే 32 మంది రైతుల నుంచి 50 ఎకరాలు భూసేకరణ చేశారు. ఈ సమయంలో ఆ రైతుల నుంచి రజనీ అనుచరులు రూ.1.16 కోట్ల మొత్తాన్ని వసులు చేశారనేది ఆరోపణ! అయితే... తాజాగా ప్రభుత్వం మారడంతో ఆ రైతులంతా ఈ విషయంపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఇదే సమయంలో... స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి కూడా ఈ విషయాన్ని తెచ్చారు. దీంతో... రజనీ మనుషులు రైతులకు రూ.90 లక్షలు వెనక్కి ఇచ్చారు! మిగిలిన రూ.26 లక్షలు శుక్రవారం ఇచ్చే ఏర్పాటు చేశారని తెలుస్తుంది. దీంతో... రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క... ఈ వ్యవహారం వెనుక విడదల రజనీ ఉన్నారని.. ఆమె కనుసన్నల్లోనే ఈ కమిషన్ దందా జరిగిందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ విధంగా ఎవరైనా నష్టపోతే.. ఫిర్యాదులు చేయొచ్చని చెబుతున్నారు.

## బీజేపీలోకి వైసీపీ ఎంపీలు!

క్రమంలో ఏపీ బీజేపీ మాజీ చీఫ్ సోము వీర్రాజు స్పందించారు. అవును... వైసీపీ ఎంపీలు బీజేపీలో చేరతారంటూ ఒక ప్రచారం ఇటీవల వైరల్ గా మారిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... బీజేపీ నేత, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి ముందుగా ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధానంగా మిథున్ రెడ్డి, అవినాష్ రెడ్డి ఈ విషయంలో అత్యుత్సాహం చుపిస్తున్నారని.. పెద్దిరెడ్డి పైనా ఒత్తిడి తెస్తున్నారని రకరకాల ప్రచారాలు తెరపైకి వచ్చారు. వీటిపై మిథున్ రెడ్డి, అవినాష్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఇందులో భాగంగా వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎవరూ పార్టీ మారడం లేదని.. వైసీపీ నేతలు పార్టీ మారుతున్నారంటూ జరుగుతున్నదంతా ఫేక్ ప్రచారమని తెలిపారు. ఇదే సమయంలో... తనకు బీజేపీలో చేరాల్సిన కర్మ పట్టలేదని.. జగన్ తనను సొంత తమ్ముడిలా చూస్తారని.. తనకు వైసీపీని, జగన్ ని వదిలి వెళ్లాల్సిన అవసరం లేదని మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమయంలో స్పందించిన సోము వీర్రాజు... వైసీపీ ఎంపీలను బీజేపీలో చేర్చుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అటువంటి ఆలోచన కానీ, ప్రతిపాదన గానీ లేవని తెలిపారు. ఇదే సమయంలో ఈవీఎంలపై అనుమానాలున్నాయని వైసీపీ నేతలు చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును అంతా గౌరవించాలని.. ఇదే సమయంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం కూడా హుందాతనంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఇక ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని ఈ సందర్భంగా వీర్రాజు తెలిపారు. ఇందులో భాగంగా... ఏపీకి అవసరమైన నిధులు, ప్రాజెక్టులూ వచ్చేలా కేంద్రంలోని బీజేపీ సర్కార్ బాధ్యతగా వ్యవహరిస్తుందని అన్నారు. ఏపీలో మద్యం పాలసీ.. వైసీపీ ఓటమిలో కీలక భూమిక పోషించిందని వీర్రాజు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

## ఎంప్లాయీ ఫ్రెండ్లీగా ఏపీ సర్కార్ !

విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జూలై 1వ తేదీ నుంచి 1-2 తారీకుల్లోనే ఉద్యోగులకు వేతనాలు ఇవ్వాలని చంద్రబాబు సర్కారు నిర్ణయించింది. ఇది.. ఉద్యోగులకు సంతోషాన్ని కలిగిస్తున్న విషయం తెలిసిందే. ఇక, ఇప్పుడు మరో గుడ్ న్యూస్ కూడా.. ఉద్యోగులకు అందించారు చంద్రబాబు. రాష్ట్ర సచివాలయ ఉద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. వారానికి ఐదు రోజుల పని విధానాన్ని పొడిగించింది. ఈ నెల 27తో ఐదు రోజుల పని విధానం ముగిసింది. ఈ నేపథ్యంలో వారికి ఈ అవకాశాన్ని కొనసాగించాలని నిర్ణయించింది.ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి మేరకు సీఎం చంద్రబాబు వారికి ఈ అవకాశం కల్పించారు. అయితే..పనిచేసే రోజుల్లో మాత్రం నిక్కచ్చిగా పనిచేయాలని ఆయన కోరారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే.. రాష్ట్ర విభజన తర్వాత.. హైదరాబాద్ నుంచి విజయవాడకు వచ్చి పోయేందుకు వీలుగా.. ఉద్యోగులకు వారానికి 5 రోజుల పనివిధానాన్ని చంద్రబాబు సర్కారే ప్రవేశ పెట్టింది. తర్వాత.. వచ్చిన జగన్ కూడా.. దీనిని కొనసాగించారు. ఇప్పుడు మరోసారిదీనిని కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

అమరావతికి బలమైన అధికారి!

రాజధాని అమరావతిని పరుగులు పెట్టించాలని భావిస్తున్న సీఎం చంద్రబాబు ఆదిశగా.. సంచలన నిర్ణయం తీసుకున్నారు. అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్ పర్సన్, ఎండీగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి లక్ష్మీ పార్థసారథిని ఆయన నియమించారు. గత టీడీపీ ప్రభుత్వంలోనూ ఇదే పదవిలో కొనసాగిన లక్ష్మీ పార్థసారథి రాజధానికి విలువైన సేవలు అందించారు. వైసిపి ప్రభుత్వంలో అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యకలాపాలను నిలిపి వేశారు. ఇక, ఇప్పుడు మరోసారి రాజధాని పనులు పట్టాలెక్కనున్న నేపథ్యంలో పార్థసారథికి పగ్గాలు అప్పగించారు

## పాలస్తీనా ఎఫెక్ట్
## ఓవైసీ ఇంటిపై దాడి




**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఇంటిపై దాడి జరిగింది. ఢిల్లీలోని ఒవైసీ ఇంటిపై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. ఈ సమయంలో అసదుద్దీన్ రాజస్థాన్ పర్యటనలో ఉన్నారు. దీంతో ఒవైసీ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. దాడిలో తన ఇంటి కిటికీలు పగిలిపోయాయని ఒవైసీ పోలీసులకు తెలిపారు. దుండగుల రాళ్ల దాడిలో ఇంటి చుట్టూ రాళ్లు పడి ఉన్నాయని ఫిర్యాదులో వెల్లడించారు. తన ఇంటిపై రాళ్ల దాడి ఇది నాలుగో సారి అని, అమిత్ షా పర్యవేక్షణలోనే ఇది జరుగుతుందని, దయచేసి ఎంపీలకు భద్రత ఇస్తారో ? లేదో ? తెలపాలని ఎంపీ అసదుద్దీన్ కోరారు. 2014 నుంచి ఇప్పటివరకు తన ఇంటిపై నాలుగు సార్లు దాడి జరిగిందని ఒవైసీ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. సమాచారం అందుకున్న ఢిల్లీ అదనపు డీసీపీ నేతృత్వంలోని పోలీసుల బృందం ఆయన నివాసానికి వెళ్లి దర్యాప్తు చేశారు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఏడాది చివర్లో రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. అందుకే అసదుద్దీన్ ఒవైసీ రాజస్థాన్‌లో పర్యటిస్తున్నారు. అక్కడ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. తన ఇంటిని కొందరు టార్గెట్ చేసి మాటి మాటికి ఇలా దాడులు చేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరొక సారి ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని పోలీసులను కోరారు. ఇటువంటి ఘాతుకానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల లోక్ సభలో సభ్యుడిగా ప్రమాణం చేసిన అసదుద్దీన్ జై పాలస్తీనా నినాదం చేయడం మూలంగానే తాజా దాడి జరిగి ఉంటుందని భావిస్తున్నారు.

## అన్న క్యాంటీన్ల 'పేరు' మార్పు!?

మంత్రి నారాయణ ప్రకటన చేశారు. వీటిలో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం రాత్రి భోజనం ఏర్పాటు చేయనున్నారు. రూ.5కే పేదలకు అందించాలని నిర్ణయించారు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై నెలకు రూ.200 కోట్ల వరకు భారం పడుతుందున్న లెక్కలు వేసినా.. ఈ కార్యక్రమంతో ప్రజలకు మేలు జరుగుతుందని భావిస్తున్నారు. ఇక, అన్న క్యాంటీన్లను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కూడా చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. సామాజికంగా వీటిని చేరువ చేసేందుకు.. స్వచ్ఛంద సంస్థల పాత్రను పెంచనున్నారు. వారి నుంచి కూడా విరాళాలు తీసుకోవాలని నిర్ణయించారు. ఇక, పెళ్లిళ్లు, పుట్టిన రోజులు, వివాహ వార్షికోత్సవాలు.. వంటివి చేసుకున్నప్పుడు కూడా.. అన్న క్యాంటీన్ల కేంద్రంగా చేసుకునేలా.. తద్వారా పేదలకు చేరువ అయ్యేలా వీటిని ఆదర్శవంతం చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. ఇదిలావుంటే.. అన్న క్యాంటీన్ల పేరు మార్పుపైనా చర్చసాగుతోంది. పేదలకు ఉపయుక్తంగా పట్టెడన్నం పెట్టే విధంగా ఉన్న ఈ క్యాంటీన్లలో మరో పేరును కూడా చేర్చాలన్నది కూటమి పార్టీ జనసేన ఆలోచనగా ఉందని తెలుస్తోంది. గతంలో తూర్పు గోదావరికి చెందిన డొక్కా సీతమ్మ అనే మహిళ.. తన ఇంటికి వచ్చిన వారికి అన్నం పెట్టి పంపేవారు. ఆమె సేవలకు గుర్తుగా అక్విడెక్ట్‌కు పేరుపెట్టుకున్నారు. గతంలో పవన్ అనేక సార్లు సీతమ్మ అన్నం పెట్టిన ఇంటిని దర్శించి వచ్చారు. ఇప్పుడు అన్నా క్యాంటీన్ల పేరులో డొక్కా సీతమ్మ పేరు చేర్చాలన్నది ఆయన ఆలోచన. దీనిపై ప్రస్తుతం ప్రతిపాదన రెడీ అయినట్టు తెలుస్తోంది. మరి దీనికి చంద్రబాబు ఏమంటారో చూడాలి.

## సభలు-సంప్రదాయాలు

భవిష్యత్తుకు సంబంధించిన నీట్ అంశంపై చర్చించాలని కోరారు. అయితే, స్పీకర్ దీనికి అంగీకరించలేదు. ఈ నేపథ్యంలో విపక్షసభ్యులు ఆందోళనకు దిగడంతో సభను తొలుత 12 గంటల వరకు వాయిదా వేశారు. అనంతరం సభ తిరిగి ప్రారంభమైనప్పటికీ.. విపక్ష సభ్యులు నీట్ అవకతవకలపై చర్చకు పట్టుబట్టడం తో సోమవారానికి వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ఇక, రాజ్యసభ సమావేశాలు కూడా ఇలానే జరిగాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చించాలని బీజేపీ సభ్యులు సుధాంశు త్రివేది ప్రతిపాదించారు. దీంతో చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ధన్యవాద తీర్మానంపై చర్చ చేపట్టారు. అయితే.. దేశంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్న నీట్ అంశాన్ని చర్చకు చేపట్టాలని.. రాజ్యసభలో విపక్ష నాయకుడు మల్లిఖార్జున ఖర్గే సహా పలువురు విపక్ష సభ్యులు పట్టుబట్టారు. ఈ సందర్భంగా చైర్మన్‌కు, సభ్యులకు మధ్య కొంత సేపు వాగ్వాదం జరిగింది. దీంతో చైర్మన్ సభను వాయిదా వేశారు. అంటే.. సభల్లో గతంలో ఉన్న విధానాలు కొనసాగాయి. ఇటు విపక్షం చెబుతున్న వాదనను అధికార పక్షం.. అధికార పక్షం వాదనను విపక్షం వినిపించుకోకపోవడంగమనార్హం. ఫలితంగా సభలు-సంప్రదాయాలు,.. నట్టేట మునుగుతున్నాయి.

## భారత్ ధని"కుల" దేశం !

సుమారు 55% గా వెల్లడించింది. వాస్తవానికి 1980వ దశకంలో సంపద అసమానతలు పెరగడం ప్రారంభమయ్యాయని అంటారు. ఇది 2000వ సంవత్సరం నుంచి మరింత పీక్స్ కి చేరిందని చెబుతున్నారు. ఈ క్రమంలోనే 2014-15 నుంచి 2022-223 మధ్యకాలంలో ఈ అసమానతలు శిఖరాగ్రానికి చేరుకున్నాయని గణాంకాలు చెబుతున్నాయి! ఈ క్రమంలోనే టాప్ 1 మిలియనీర్ల జనాభా దేశంలోని మొత్తం సంపదలో సుమారు 40శాతానికి పైగా నియంత్రిస్తున్నట్లు తాజా నివేదిక పేర్కొంది. ఇది 1980లో 12.5 శాతంగా ఉండటం గమనార్హం!

# ఎడిటర్ వాయిస్

## నిరంకుశ పోకడలు

భారతీయ జనతా పార్టీకి సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ముకుతాడు వేసినా, దాని నిరంకుశ ధోరణిలో ఏ మార్పూ కనపడటం లేదు. 18వ లోక్‌సభకు సభాపతి, ఉప సభాపతి ఎన్నిక విషయంలో ఆ పార్టీ ఏకపక్ష వైఖరి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసింది. లోక్‌సభలో సభాపతిగా అధికార పక్ష సభ్యుడిని, ఉప సభాపతిగా ప్రతిపక్ష సభ్యుడిని నియమించుకోవడం ఒక సాంప్రదాయంగా వస్తోంది. రాజ్యాంగంలోని 93వ అధికరణం ఈ విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించింది. "లోక్‌సభ తన సభ్యుల్లో ఒకరిని స్పీకర్‌గా, మరొకరిని డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నుకుంటుంది. స్పీకరు ఎన్నిక తేదీని రాష్ట్రపతి నిర్ణయిస్తారు. అదే రోజు డిప్యూటీ స్పీకరు ఎన్నిక కూడా జరుగుతుంది." అని పేర్కొంది. తొలి లోక్‌సభ నుంచి 16వ లోక్‌సభ వరకూ ఈ రాజ్యాంగ నిర్దేశం అమలైంది. ప్రారంభంలో అధికార పక్ష సభ్యుల నుంచే స్పీకరు, డిప్యూటీ స్పీకర్ల ఎన్నిక జరిగేది. 1969లో మేఘాలయకు చెందిన ప్రతిపక్ష సభ్యుడు గిల్బర్ట్ స్వేల్ డిప్యూటీ స్పీకరుగా నియమితులయ్యారు. అప్పటినుంచి పాలక పార్టీ నుంచి కాక వేరే పార్టీ సభ్యుడిని ఉప సభాపతిగా ఎన్నుకోవడం ఆనవాయితీగా వస్తోంది. మోడీ రెండోసారి ప్రధాని అయిన తరువాత అనేక ప్రజాస్వామిక విధానాలకు తిలోదకాలిచ్చినట్టే- డిప్యూటీ స్పీకరు ఎన్నికకు కూడా మంగళం పాడేశారు. అనేక అంశాలపై ప్రశ్నించి, ప్రస్తావించి, చర్చించాల్సిన పార్లమెంటును అధికార పక్ష బల ప్రయోగశాలగా మార్చేశారు. ప్రతిపక్ష సభ్యులను బలవంతంగా సభనుంచి గెంటేసి, మంద బలంతో ప్రజావ్యతిరేక చట్టాలను తీసుకొచ్చే దుస్సాహస చర్యలకు పాల్పడ్డారు. ఈ నిరంకుశ నిర్వాకాలు నిరాటంకంగా కొనసాగించటానికి వీలుగా ఉప సభాపతి స్థానాన్ని భర్తీ చేయడం మానేశారు. డిప్యూటీ స్పీకరు పదవిని ప్రతిపక్షానికి కేటాయించే సాంప్రదాయం జనతా ప్రభుత్వం, నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాల్లోనూ, వాజపేయి హయాంలోనూ, తరువాత యుపిఎ కాలంలోనూ కొనసాగింది. 2014లో మోడీ తొలిసారి ప్రధాని అయినప్పుడూ అన్నా డిఎంకెకు చెందిన తంబి దురై డిప్యూటీ స్పీకరుగా ఉన్నారు. 2019లో బిజెపి సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంత సంఖ్యాబలం సాధించాక- డిప్యూటీ స్పీకరు స్థానానికి చాప చుట్టేసింది. గత ఐదు దశాబ్దాల సాంప్రదాయాన్ని పాటించాలనే ఇండియా బ్లాకు పార్టీలు పట్టుబట్టాయి. అయినా, మొండిగా వ్యవహరించటం మోడీ సర్కారుకే చెల్లింది. గడచిన పదేళ్ల నిరంకుశ ధోరణినే ఇప్పుడూ అనుసరించటం 2024 ప్రజల తీర్పును ఉల్లంఘించటమే! ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కి చెందిన ప్రాంతీయ పార్టీలు వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉంది. గడచిన పదేళ్లలో బిజెపితో ప్రత్యక్ష భాగస్వామ్యం లేకపోయినా అన్ని సందర్భాల్లోనూ వంత పాడిన వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కూడా కమలాన్ని బలపర్చటం విచారకరం. శాసనసభలో తనకు 10 శాతం సభ్యులు లేకపోయినా ప్రతిపక్ష హోదా ఇవ్వాలని ఘోషిస్తున్న ఆ పార్టీ- లోక్‌సభలో అధికార పార్టీ కొమ్ము కాయడం ద్వంద్వ వైఖరి. రాష్ట్ర ప్రజలిచ్చిన తీర్పు నుంచి కూడా ఆ పార్టీ ఎలాంటి గుణపాఠమూ తీసుకున్నట్టు లేదు. ప్రతిపక్షం బలపడితేనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందన్న వాస్తవాన్ని మరవరాదు. టిడిపి, జనసేన కూడా బిజెపికి మద్దతిచ్చి, తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి మచ్చ తెచ్చాయి. డిప్యూటీ స్పీకరు పదవి ప్రతిపక్షానికి ఇవ్వాలని గట్టిగా కోరి ఉండాల్సింది. ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని నాటి కేంద్ర ప్రభుత్వం అప్రజాస్వామికంగా రద్దు చేస్తే, తెలుగు ప్రజలు, దేశంలోని కాంగ్రెసేతర పార్టీలూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమించి, విజయం సాధించాయి. అలాంటి ఒరవడిని కొనసాగించాల్సిన టిడిపి ౘా% మోడీ షాల నిరంకుశ పోకడలకు వంత పాడితే ప్రజాస్వామ్యానికి నష్టం. అంతేగాక విధానపరంగా నిక్కచ్చిగా నిలబడకుండా వారసత్వాన్ని కాపాడడం సాధ్యం కాదు. ఇప్పటికైనా బిజెపి డిప్యూటీ స్పీకరు స్థానాన్ని ప్రతిపక్షానికి కేటాయించి, పార్లమెంటరీ సాంప్రదాయాన్ని గౌరవించాలి. అలా చేసేలా టిడిపి, జనసేన, వైసిపి తమ వంతు పాత్ర నిర్వహించాలి. తద్వారా తెలుగు ప్రజల ప్రజాస్వామ్య కాంక్షను బలపర్చాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# అసమర్ధ పాలకులు - ఆగని కుంభకోణాలు




**నూతన జాతీయ విద్యా విధానం ద్వారా ప్రపంచ స్థాయి విద్యను అందిస్తామంటున్న బిజెపి ప్రభుత్వం విద్యార్థుల పట్ల తన ప్రాథమిక బాధ్యతను మరిచిపోతున్నది. భారత దేశంలో కాలేజి అడ్మిషన్లు, ప్రభుత్వ ఉద్యోగాల సాధన అనేది 12 సంవత్సరాల పాటు విద్యార్థులు చదివిన చదువు, సాధించుకున్న గ్రేడ్లు, వారి అనుభవాల ప్రకారం జరగడం లేదు. మూడు గంటల వ్యవధిలో సాగుతున్న తప్పుదారి పట్టించే ప్రయత్నాలపై ఆధారపడి ఉంటున్నది. దీనిని బిజెపి పెంచి పోషిస్తున్నది. అందుకే ఈ కుంభకోణాలన్నీ బిజెపి పాలిత రాష్ట్రాలైన గుజరాత్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, బీహార్‌లలో ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ఈ మధ్య కాలంలో ఉత్తరప్రదేశ్ పోలీసు నియామకాల్లో కూడా స్కాములు జరిగాయి. నీట్, నెట్, మెయిన్స్ వంటి ప్రవేశ పరీక్షలకు పోటీ చాలా తీవ్రంగా ఉంటుంది.**

భారత దేశంలో పాఠశాల వ్యవస్థ బలహీనంగా ఉంది. నేషనల్ స్టాటిస్టిక్స్ అండ్ శాంపిల్ సర్వే ఆఫీస్ ప్రకారం దీని మూలంగా ప్రతి నలుగురు విద్యార్థుల్లో ఒకరు కోచింగ్ నిమిత్తం ట్యూషన్ సెంటర్లలో చేరుతున్నారు. కొన్ని రాష్ట్రాల్లో ఇది 90 శాతంగా ఉంది. ఈ కోచింగ్ సెంటర్లు 2008 నుండి 2013 మధ్య కాలంలో బాగా పెరిగాయి. ఇప్పుడు మరింతగా పెరుగుతున్నది. 2020 నుండి 2024 వరకు నీట్ పరీక్షలో పాల్గొన్న వారి సంఖ్యను చూస్తే ప్రతీ ఏడాది ఇవి ఎంతగా పెరుగుతున్నాయో తెలుస్తుంది. 2020లో 15,97,435 మంది నీట్ పరీక్ష రాయగా, 2024లో 23,33,297 మంది రాశారు. పెరుగుతున్న ఈ పోటీని ప్రైవేట్ కోచింగ్ సెంటర్లు ఉపయోగించు కుంటున్నాయి. విద్యార్థుల మధ్య పెరుగుత్ను పోటీ కోచింగ్ సెంటర్ల మధ్య పోటీని పెంచుతుంది. ఈ మార్కెట్ ను అందిపుచ్చుకోవడంలో ఉత్తరాది రాష్ట్రాలు ముందున్నాయి. అందులో ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లో కాన్పూర్, గోరఖ్‌పూర్ వంటి ప్రాంతాలు దీనిని హస్తగతం చేసుకున్నాయి. అందుకే ప్రతి సంవత్సరం ఈ పరీక్షలలో ఉత్తరప్రదేశ్ నుండి ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొంటారు. ఈ సంవత్సరం నీట్ కు కూడా ఉత్తరప్రదేశ్ నుండే అత్యధికంగా 3,39,125 మంది పాల్గొన్నారు. అక్కడ విద్యార్థులు ఇరుకు గదుల్లో చాలీచాలని తిండి తింటూ అహర్నిశలు కష్టపడి చదువుతుంటారు. పెరుగుతున్న ఈ పోటీ, ఉద్యోగాల కొరత కోచింగ్ సెంటర్లకు అధిక ఫీజులు అందిస్తుంటే రాజకీయ నాయకులు స్కాములు చేస్తూ కోట్లు సంపాదిస్తున్నారు. దీనికి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం తోడవుతున్నది.

దేశాన్ని కుదిపివేసిన 'వ్యాపమ్' కుంభకోణం

బొగ్గు గనుల కుంభకోణం, మైనింగ్ కుంభకోణం కంటే ఘోరమైనది, మోసపూరితమైనది వ్యాపమ్ కుంభకోణం. మధ్యప్రదేశ్‌లో జరిగిన ఈ స్కామ్ 2013లో బహిర్గతం అయింది. ప్రభుత్వం పోలీసులతో స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసింది. ఈ కుంభకోణంలో అభ్యర్థుల నుండి 2,00,000 వరకు వసూలు చేసే లాభదాయకమైన వ్యాపారాన్ని సాగించిన ఘనత ఇండోర్ వైద్యుడు జగదీప్ సాగర్‌ది. ఉత్తర ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ లోని తన కోచింగ్ సెంటర్ అడ్డాగా ఇటువంటి దారుణాలకు పాల్పడి కోట్ల రూపాయలు సంపాదించాడు. ఇతగాడు 13,00,000 రూపాయలతో నింపిన పరుపుపై నిద్రించాడని 'హిందుస్తాన్ టైమ్స్'లో 'వింటేజ్ వైన్-బెడ్ ఆఫ్ క్యాష్' అనే శీర్షికతో వచ్చిన నివేదిక తెలిపింది. ఈ స్కామ్ ద్వారా భూమి, విలాసవంతమైన కార్లు, ఆభరణాలను కూడబెట్టాడని పోలీసులు పేర్కొన్నారు. కానీ సాగర్ లాంటి వాళ్లు ఈ కుంభకోణంలో కోకొల్లలు. 2013 నుండి 2015 మధ్య కాలంలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ 2,235 మందిని అరెస్టు చేసింది. 1860 మందిని ప్రశ్నించిన తరువాత బెయిల్‌పై విడుదల చేసింది. తీగ కదిపితే డొంకంతా కదిలినట్లు ఒక్కర్ని అరెస్టు చేసి ప్రశ్నిస్తే మొత్తం రాజకీయ నాయకుల గుట్టంతా బయట పడింది. ఈ స్కామ్‌లో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కుటుంబ సభ్యులు, ఆరోగ్య, విద్య, మైనింగ్ శాఖలను నిర్వహించిన సీనియర్ మంత్రి లక్ష్మీకాంత్ శర్మ, ఆయన మాజీ సహాయకుడు సందీప్ శర్మ, అప్పటి గవర్నర్‌తో పాటు ఆయన కుమారుడు శైలేష్ యాదవ్‌తో సహా పై నుండి కింది వరకు అందరికి సంబంధాలున్నాయని టాస్క్‌ఫోర్స్ కనిపెట్టింది. దీనిని కప్పిపుచ్చడం కోసం సాక్షులనేవారు లేకుండా చేయడానికి హత్యల పరంపర కొనసాగింది. 2010 నుండి 'వ్యాపమ్' స్కామ్‌తో సంబంధం ఉన్న 40 మందికి పైగా వైద్యులు, వైద్య విద్యార్థులు, పోలీసులు, సివిల్ సర్వెంట్లు అనుమానాస్పద స్థితిలో హత్యలు చేయబడ్డారు. ఇంతటి ఘోరం జరుగుతుంటే పుట్టిన వారు ఏదో ఒక రోజు చనిపోవాల్సిందేనని, చనిపోయిన వారెవరూ హత్య చేయబడలేదని బిజెపి కప్పిపుచ్చుకుంది.

'వ్యాపమ్'ను మించిన 'డిమ్యాట్' కుంభకోణం : 'వ్యాపమ్' కుంభకోణం బయటపడిన రెండు సంవత్సరాల తరువాత 2015లో మళ్లీ మధ్యప్రదేశ్ లోనే (డి.ఎం.ఎ.టి) కుంభకోణం బయట పడింది. డెంటల్ అండ్ మెడికల్ అడ్మిషన్ టెస్ట్ (డి.ఎం.ఎ.టి) అనేది మధ్యప్రదేశ్‌లోని ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో ప్రవేశాలకు నిర్వహించే పరీక్ష. ఈ పరీక్షను అసోసియేషన్ ఫర్ ప్రైవేట్ మెడికల్ అండ్ డెంటల్ కాలేజెస్ (ఎ.పి.డి.ఎం.సి) నిర్వహించేది. ఇందులో అడ్మిషన్ల స్కామ్ 2006 నుండి జరుగుతున్నదని నిర్ధారణ అయ్యింది. ఇందులో ఒక్కొక్క అభ్యర్థి నుండి 15 లక్షల నుండి కోటి రూపాయల వరకు వసూలు చేశారు. సుమారు రూ.10,000 కోట్ల వరకు స్కామ్ జరిగింది. వ్యాపమ్ కుంభకోణం, డిమ్యాట్ కుంభకోణం ఒకే పద్ధతిలో జరిగాయని మధ్యప్రదేశ్ ప్రొఫెషనల్ ఎగ్జామినేషన్ బోర్డు (ఎం.పి.పి.ఇ.బి) మాజీ డైరెక్టర్ యోగేష్ దర్యాప్తు అధికారులకు చెప్పారు. విచారణ అనంతరం సుప్రీంకోర్టు డిమ్యాట్ కుంభకోణం వ్యాపమ్ కుంభకోణం కంటే అధ్వాన్నంగా ఉందని పేర్కొంది. ఈ కుంభకోణాలన్నింటిలో బిజెపి పాత్ర ఉండటంతో ప్రజల్లో బిజెపిపై తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది. దీనిని తప్పుదోవ పట్టించడానికి కేంద్ర ప్రభుత్వం మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఎం.సి.ఐ నిర్వహించే ప్రీ-మెడికల్ టెస్ట్‌ను ఒకే దేశం-ఒకే పరీక్ష అంటూ నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్‌కు (నీట్) మార్చింది. 2013 నుండి నీట్-యుజి , నీట్-పిజి ని నిర్వహించే బాధ్యత నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్‌టిఏ కు అప్పగించింది. ఎన్‌టిఏకు దీన్ని అప్పగించడంపై అనేక విమర్శలు ఎదురయ్యాయి. ముఖ్యంగా తమిళనాడు, కేరళ రాష్ట్ర ప్రభుత్వాలు ముక్త కంఠంతో వ్యతిరేకించాయి. అనంతరం కేవలం 2 భాషల్లోనే నిర్వహించే ఈ పరీక్షను 13 భాషల్లో నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ ఎన్‌టిఏ దీన్ని నిర్వహించడంలో పూర్తిగా విఫలమైంది. పరీక్ష నిర్వహణ మొదలుకొని ఫలితాల విడుదల వరకు అనేక అవకతవకలు జరుగుతున్నాయి. 2020లో మధ్యప్రదేశ్‌లో చింద్వారా జిల్లాకు చెందిన ఒక యువతి కేవలం ఆరు మార్కులు వచ్చాయని ఆత్మహత్య చేసుకుంది. అదే సంవత్సరం మృదుల్ రావత్‌కు 720 మార్కులకు 329 వచ్చాయి. అతను ఎన్‌టిఏ అధికారులను సంప్రదించగా 650 మార్కులతో ఎస్‌టి విభాగంలో ఆలిండియా టాపర్‌గా నిలిచాడు. ఒక సంవత్సరం తెలంగాణలో సాంకేతిక లోపం వలన విద్యార్థులు చివరి 40 ప్రశ్నలు కోల్పోయారు. ఇప్పుడు ఏకంగా పేపర్ లీకేజికి పాల్పడింది. విమర్శలు వస్తున్న సందర్భంలో ఎటువంటి లోపాలు జరగవని, పరీక్షా పత్రాలు అత్యంత గోప్యంగా ఉంచ బడతాయని చెప్పిన ప్రధాని ఇప్పుడు స్పందించడమే లేదు.

**'నీట్'గా స్కామ్ :** కుంభకోణాలను అరికట్టడానికి తీసుకు వచ్చిన 'నీట్' ఇప్పుడు అతి పెద్ద కుంభకోణంగా మారింది. ఈ సంవత్సరం నీట్-యుజి పరీక్ష మే 5న 4750 సెంటర్లలో నిర్వహించబడింది. దీనికి దేశవ్యాప్తంగా 23,33,297 మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షలో అవకతవకలు చోటు చేసుకున్నాయనే ఆరోపణలు వచ్చాయి. కానీ విద్యా శాఖామంత్రి ధర్మేందర్ ప్రధాన్ మొదట ఎటువంటి అవకతవకలు జరగలేదని చెప్పుకొచ్చారు. తరువాత అక్షయ అనే విద్యార్థిని నీట్ పరీక్ష పేపర్ లీక్ అయిందని సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అదేవిధంగా పరీక్ష ముందు రోజు బీహార్‌లో పేపర్ లీక్ చేశారని 14 మందిని అరెస్టు చేయడం జరిగింది. 30 మంది అభ్యర్థుల నుండి 30 నుండి 40 లక్షల రూపాయలు వసూలు చేశారని కనుగొన్నారు. గుజరాత్ లోని ఫారిన్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ అధినేత పురుషోత్తమ్ రారు, అధ్యాపకుడు తుషార్ భట్ సహకారంతో అభ్యర్థుల నుండి రూ. 10 లక్షలు వసూలు చేసి పేపర్ లీక్ చేశాడని వార్తలు వినిపించాయి. చివరికి ఫలితాల్లో ఎన్నడూ లేని విధంగా 69 మందికి 720/720 వచ్చాయి. అందులో ఒకే సెంటర్‌లో 8 మంది టాప్ ర్యాంక్‌తో నిలిచారు. చాలా మందికి అసాధారణంగా 718, 719 మార్కులు వచ్చాయి. దీనితో ఈ ఆరోపణలన్నీ నిజమయ్యాయి. తప్పని పరిస్థితిలో మొదట ఎటువంటి అవకతవకలు జరగలేదని చెప్పిన విద్యా శాఖా మంత్రి రెండు చోట్ల అవకతవకలు జరిగాయని ఒప్పుకున్నారు. సుప్రీంకోర్టు జోక్యంతో గ్రేస్ మార్కులు వచ్చిన 1563 మందికి మరలా జూన్ 23న పరీక్ష నిర్వహించారు. కానీ ఈ పరీక్షకు కేవలం 813 మందే హాజరయ్యారు. నీట్ కౌన్సిలింగ్ జులై 6న ఉంటుందనగా సుప్రీంకోర్టు ఈ స్కామ్‌పై విచారణను జులై 8కి వాయిదా వేసింది. దీనితో కొంత మంది కౌన్సిలింగ్ రెండు రోజులు పొడిగించాలని కోరినప్పటికీ వారి పిటిషన్లు తోసిపుచ్చింది. నీట్-యుజి స్కామ్ నుండి బయట పడక ముందే నీట్-పిజి పేపర్ లీక్ అయ్యిందని చెప్పి 24 గంటల్లోనే నీట్-పిజి పరీక్షను ప్రభుత్వం రద్దు చేసింది. ఈ కుంభకోణాల వలన దేశంలో నీట్‌కు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులు ఎక్కువగా నష్టపోతున్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారు. అనేక రాష్ట్ర ప్రభుత్వాలు నీట్ కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రభత్వంపైనా న్యాయ వ్యవస్థపైనా ఒత్తిడి చేస్తున్నాయి. కానీ మన రాష్ట్రంలోని రాజకీయ నాయకులకు కనీసం చీమ కుట్టినట్లు కూడా అనిపించడం లేదు. ఈ ఏడాది ఎ.పి లో 140 సెంటర్లలో 68,022 మంది విద్యార్థులు నీట్-యుజి పరీక్ష రాశారు. వారి గురించి ఒక్క నాయకుడూ మాట్లాడటం లేదు. ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలు, ఆ యా పార్టీల నుండి ఎన్నికైన పార్లమెంటు సభ్యులు ఈ నీట్ స్కామ్‌పై స్పందించాలి. ఎన్‌టిఏ రద్దు చెయ్యాలనే డిమాండ్‌ను బలపరచాలి. ప్రవేశ పరీక్షలు పాత పద్ధతిలోనే ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం నిర్వహించుకొనేలా రాష్ట్రాల హక్కుల రక్షణకై విద్యార్థులంతా ఐక్యంగా మరిన్ని పోరాటాలు నిర్వహించాలి.

## ఫేక్ ఫ్రెండ్స్ ను ఇలా గుర్తుపట్టేయండి.!



మనం ప్రతిరోజూ చాలా మందిని కలుస్తాము. చాలా మంది మనకు స్నేహితులు అవుతారు. కానీ నిజమైన స్నేహితులు అని పిలవగలిగే వారు చాలా తక్కువ. వీళ్లు మన స్నేహితులు అని భావించిన వారిలో కూడా స్నేహితులుగా నటించే వారే చాలా మంది ఉంటారు. కానీ వాస్తవానికి వారు స్నేహితులు కాదు, కేవలం నటిస్తారు.వీళ్లందరూ ఫేక్ ఫ్రెండ్స్.. ఇలాంటి స్నేహితులను సకాలంలో గుర్తించకపోతే చాలా అత్యవసర సమయాల్లో ద్రోహం చేస్తారు. అందుకే నకిలీ వ్యక్తులను ఎలా గుర్తించాలో తెలుసుకోవాలి. అలాంటి స్నేహితులు జీవితంలో ఉంటే సున్నితంగానే వారిని దూరం పెట్టాలి.తరచుగా మనకు కొంతమంది స్నేహితులు ఉంటారు. వారి కోసం మనం అవసరమైనప్పుడల్లా సమయం కేటాయిస్తాము, కానీ నకిలీ స్నేహితులు మన కోసం సమయం కేటాయించరు. ఎప్పుడైనా అత్యవసరం అయినప్పుడు మాత్రమే వాళ్ళు కలవడం, మాట్లాడటం జరుగుతుంది. ఆ సందర్భాలలో కూడా తమ పని నెరవేర్చుకునే దిశగానే వారి ప్రవర్తన సాగుతుంది. నిజమైన స్నేహితుల మధ్య పోటీ అనేది ఎప్పుడూ ఆరోగ్యకరంగా ఉంటుంది. కానీ నకిలీ స్నేహితులు తమ స్నేహితులతో పోటీని ఆరోగ్యకరంగా కాకుండా అహంకారంతో స్వీకరిస్తారు. ఎప్పుడూ తనే నెగ్గాలనే ఆలోచనతో ఉంటారు. కొన్ని సార్లు పోటీలో గెలవడానికి స్నేహాన్ని అయినా వదలడానికి వెనుకాడరు. నకిలీ స్నేహితులు నిజాలు చెబుతున్నామంటూ తమ స్నేహితులను బాధపెడతారు. మనసు నొచ్చుకునే మాటలు మాట్లాడతారు. ఇతరుల ముందు కూడా ఏ మాత్రం సంకోచించకుండా విమర్శలు చేస్తారు. ఇలాంటి వారు లోలోపల సంతోషపడుతుంటారు. నిజమైన స్నేహితులు స్నేహితులను వారి పరిస్థితులను అర్థం చేసుకుంటారు. కానీ నకిలీ స్నేహితులు మాత్రం తాము అనుకున్న విషయాలు, పనులు జరగడం కోసం చాలా ఒత్తిడి చేస్తారు. తమ పనులు నెగ్గేవరకు ఎమోషనల్ బ్లాక్మెయిల్ అయినా చేస్తారు. పైపెచ్చు నీది నిజమైన స్నేహం కాదంటూ నిందిస్తారు. కొంతమంది డొంకతిరుగుడు మాటలు మాట్లాడతారు. నిజాలు చెప్పరు. దాచిపెడతారు. నిజమైన స్నేహితులు అయితే ఇలా దాచిపెట్టరు. ఎలాంటి విషయాలు అయినా సరే నేరుగా బయటకు చెబుతారు. అదే చెడు స్నేహితులు ఇతరుల ముందు తమ స్నేహితుల గూర్చి చెడుగా చెబుతారు. వారిని నిలదీసినప్పుడు నేను చెప్పలేదంటూ వ్యతిరేకంగా మాట్లాడటం, దబాయించడం చేస్తారు.

## పాలకూర ఎలా వండితే మంచిది? లాభాలేంటంటే.!



ఆకుకూరలు ఆరోగ్యానికి ఎంతో మంచివి. వీటిలో పాలకూరను సూపర్ ఫుడ్ అని చెప్పవచ్చు. దీంట్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందుకే దీన్ని పోషకాలకు పవర్ హౌస్ అని అంటారు. విటమిన్ ఎ, సి మరియు కె పుష్కలంగా ఉన్నాయి. ఇది మన రోగనిరోధక శక్తిని మెరుగుపరచడమే కాకుండా, దీని వినియోగం ఆక్సీకరణ ఒత్తిడి వల్ల వచ్చే వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. మన ఎముకలు ఆరోగ్యంగా మరియు దృఢంగా ఉండాలంటే బచ్చలికూర పుష్కలంగా తినాలని వైద్యులు కూడా సిఫార్సు చేస్తున్నారు. శరీరంలో హిమోగ్లోబిన్ పెరగాలంటే పాలకూర తినాలి. ఇందులో ఉండే ఐరన్ రక్తహీనత వంటి వ్యాధుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. పాలకూరతో సూపులు, పన్నీర్ తో కలిపి వంటలు, పప్పు వంటివి తయారు చేస్తారు. అయితే చాలామంది పాలకూర వండటంలో తప్పులు చేస్తున్నారట. తాజాగా శుభ్రంగా ఉన్న పాలకూరను పచ్చిగానే సలాడ్ లో తినచ్చు. దీన్ని ఇతర కూరగాయాల వంటలలో చివరగా వేసి కాసింత వేపచ్చు. అయితే చాలామంది మాత్రం దీన్ని మొదట నీళ్లలో ఉడికించి ఆ తరువాత మళ్లీ చల్లనీళ్లో వేసి వేడి తగ్గాక పేస్ట్ చేసి కూరల్లో వాడుతుంటారు. ఇది ఎంతమాత్రం సరైన పద్ధతి కాదు. పాలకూర చపాతీలు, పాలక్ పనీర్ కూర, పాలకూర సూప్ మొదలైనవన్నీ ఇలానే చేస్తారు. ఇలా చేయడం వల్ల పాలకూరలో పోషకాలన్నీ పోతాయి. రంగు తప్ప దీన్నుండి ఏమీ లభించదు. అయితే పాలకూరను టమోటా, మిరియాల పొడితో కలిపి తింటే శరీరం ఐరన్ గ్రహించే సామర్థ్యం పెరుగుతుందట. గర్భిణీ స్త్రీలకు పాలకూర చాలా మంచిది. ఇందులో ఫోలిక్ యాసిడ్ ఉంటుంది, ఇది గర్భిణీ స్త్రీకి అవసరమైన పోషకం. ఫోలిక్ యాసిడ్ శిశువును పుట్టుకతో వచ్చే లోపాల నుండి రక్షించడంలో సహాయపడుతుంది.

మధుమేహం : పాలకూర మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇందులో ఆల్ఫా-లిపోయిక్ యాసిడ్ ఉంటుంది. ఇది యాంటీఆక్సిడెంట్. దయాబెటిక్ రోగులలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గించడం, ఇన్సులిన్ నిరోధకతను పెంచడం ద్వారా ఆక్సీకరణ ఒత్తిడిని ఎదుర్కోవటానికి సహాయపడుతుంది.

**రక్తపోటు :** పాలకూరలో పొటాషియం ఉండటం వల్ల రక్తపోటును నియంత్రించడం సులభం అవుతుంది. అధిక రక్తపోటు సమస్య ఉన్నవారు పాలకూరను తప్పనిసరిగా తీసుకోవాలి.

**క్యాన్సర్ :** క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉన్నాయి, ఇవి క్యాన్సర్‌కు కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌ను నాశనం చేయడంలో ప్రభావవంతంగా ఉంటాయి.

**ఎముకలు :** పాలకూరలో లభించే విటమిన్ కె ఎముకలను ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా కాల్షియం శోషణను పెంచుతుంది. విటమిన్ కె లోపం వల్ల ఎముకలు విరిగిపోయే అవకాశాలు పెరుగుతాయి.

**జీర్ణక్రియ :** పాలకూరలో ఐరన్ తో పాటు ఫైబర్, నీటి శాతం సమృద్ధిగా ఉంటాయి. దీని వినియోగం మలబద్ధకం సమస్యను నయం చేయడంలో సహాయపడుతుంది. మలబద్ధకం నుండి ఉపశమనానికి, జీర్ణవ్యవస్థను మెరుగుపరచడానికి బచ్చలికూర ఒక ఆరోగ్యకరమైన ఎంపిక.

## లోకం గురించి పరశురాముని ఆలోచన ఏమిటి?

ఒక రోజు పరశురాముడు దత్తాత్రేయుని సందర్శించడానికి బయలుదేరి మార్గమధ్యలో లోకవ్యవహారం గురించి ఆలోచిస్తూ ఇలా అనుకొన్నాడు. "అయ్యో! నేను ఇంతవరకు దేనిని గురించి ఆలోచించాలో ఆ ముఖ్య విషయం గురించి ఆలోచించలేదు. ప్రవాహంలో పడి కొట్టుకొనిపోతున్నవాడిలా - ఎలా వెళుతున్నానో, ఎందుకు వెళ్ళుతున్నానో తెలియకుండానే అందరితోపాటు నేను కూడా వ్యవహారం చేస్తున్నాను. గ్రుడ్డివాని వెంట వెళ్ళే గ్రుడ్డివారివలె ప్రజలందరూ ఒకరిని చూసి మరొకరుగా వ్యవహారములలో మునిగిపోతున్నారు. తాము చేస్తున్న పనికి పర్యవసానం ఎలా ఉంటుందో తెలుసుకోకుండానే ప్రజలు వ్యవహరిస్తున్నారు. ఎవనికైనా ఒకనికి ఏదో కొంచెం ఫలం దైవికంగా సంభవించడం చూసి, తమకు కూడా అటువంటి ఫలమే అంతకన్నా అధికంగా లభిస్తుందనే పేరాశతో, శక్తికి మించిన పనులను పూనుకొని ఆపదలను కూడా పొందుతున్నారు. ఇదంతా - ఎరను చూసి దానికొరకు గాలములో చిక్కుకొంటున్న చేపలాగా ఉంది. అలాగాక ఈ దిక్కుమాలిన సంసారంలో సుఖం ఏముంది? దేవతల నుండి క్రిమికీటకముల వరకు అందరూ సుఖం పొందాలనే మిక్కిలి ఆరాటంతో వ్యవహరిస్తున్నారు. నాలుక వలన కలిగే రుచి, మైథునం వలన సుఖం క్రిమికీటకములతో సమానంగానే త్రిలోకాధిపతికీ కలుగుతున్నది. భౌతికమైన ఈ దేహం కొరకే సర్వం కోరబడుతున్నది. ఇది మల మూత్ర మాంసం మొదలైనవాటితో పూర్ణమై, కుత్సితమై, దుఃఖమూలమై ఉంది. దీని మూలంగానే పుత్ర-మిత్ర-కళత్ర రూపమైన సంసారం ఏర్పడుతున్నది. ఇటువంటి దేహమునే తననుగా భావిస్తూ దీనికోసమే పామరుడు, పండితుడు కూడా నింద్యకృత్యములకు పాల్పడుతున్నారు. దేహం రోగగ్రస్తమై ముసలితనంలో కృశించి హేయమవడం ఇతరులలో చూస్తున్న ప్రతివ్యక్తి, నా శరీరం మాత్రం అటువంటి బాధలకు లోను కాదు అన్నట్లు వ్యవహరిస్తున్నాడు. ఈ కుత్సితమైన శరీరమునందే స్త్రీలు, పురుషులు సౌందర్యమును భావిస్తూ భోగలంపటులు అవుతున్నారు. నాలుకయొక్క రుచికి, మైథున సుఖమునకు



లోబడి మానవులు ఎల్లపుడూ అతి సమీపంలోనే ఉండే మృత్యువును గమనించడం లేదు. తమ జీవితం ఎంత అల్పమైందో గుర్తించని ఈ మానవులు దీర్ఘ కాలంలో, ఎప్పటికో లభించు ఫలములను కోరి నిరంతరం పాటుపడుతున్నారు. స్వార్థం కోసం వీరు ఇతరులను చంపడానికి కూడా వెనుకాడరు. ఇలా కామక్రోధ పరాయణులై వీరు పొందే సుఖం ఏమిటి? అల్పసుఖంకోసం వీరు అధిక దుఃఖమునే పొందుతున్నారు. వీరి ఆశలకు అంతం ఎక్కడ? ఆశ ఉన్నంతవరకు సుఖం ఎక్కడ? మనస్సు కామానికి లొంగడమే మహాదుఃఖము. సర్వసంపదలతో సామ్రాజ్యం లభించినవానికైనా సుఖం ఎక్కడిది? వాటిని ఇంకా అభివృద్ధి చేయాలనే ఆశ వలన, శత్రువులు వచ్చి చంపుతారేమో అనే భయం వలన రాజులకు, ధనవంతులకు కూడా ఎల్లపుడూ దుఃఖమే కలుగుతోంది. ఎంతో కష్టపడి మనుష్యులు సంపదలను పొందుతున్నారు. వాటికొరకే మిత్రులు శత్రువులు అవుతున్నారు. పుత్రులు తండ్రులపై తిరగబడుతున్నారు. ప్రియురాలు ప్రియునికి ద్రోహం చేస్తున్నది. భార్యాపుత్రులు కూడా ధనవంతునకు మృత్యువును కోరుతున్నారు. అలా మృత్యువుతో సమానమైన ధనమును కోరుతూ మానవులు కుటుంబమును తమచుట్టూ గూడువలె అల్లుకొని, అందులో చిక్కుపడి బయటకు రాలేక తన్నుకొంటున్నారు. ఎవడు ఏ కుటుంబంతో ఎటువంటి సంబంధమును, ఎంతకాలం కలిగి ఉన్నా ఒకప్పటికి వియోగం పొందక తప్పదు. కానీ, భార్యా పుత్రులతో సంబంధం అత్యంత స్థిరమైనట్లుగా స్నేహమును పెంపొందించుకొని, మనుష్యులు చివరకు మహాదుఃఖమును పొందుతున్నారు. ధనములు, జనములు మొదలుగా సర్వము అత్యంత బలిష్ఠమైన మృత్యువుచేత ఆక్రమింపబడి ఉంది. కావున మనశ్శాంతిని కోరే బుద్ధిమంతుడు ఎవడూ వాటిమీద ఆసక్తి చెందకూడదు. ఏది ప్రాప్తిస్తే భయమే ఉండదో, అటువంటి పదమునే బుద్ధిమంతుడు కోరుకోవాలి. కాబట్టి అభయమును కలిగించే విజ్ఞానం కోసం నేను మహనీయుడైన దత్తాత్రేయుని ఆశ్రయిస్తాను అనుకున్నాడు పరశురాముడు.

## అపరిశుభ్రత వాతావరణంలో వంటశాల



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక బాలయోగి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వండే భోజనాల వంటశాలలో అపరిశుభ్రత వాతావరణం నెలకొంది. వివరాల్లోకి వెళితే గురుకుల పాఠశాలలో సుమారు 540 మంది విద్యార్థునులు హాస్టల్లో ఉండి విద్యను కొనసాగిస్తున్నారు. ఉ విద్యార్థులకు వండే ఆహార పదార్థాలు నాణ్యత లోపం లోపించింది. విద్యార్థులు తాగే మంచినీటి ఆర్వో ప్లాంట్ కూడా పనిచేయడం లేదు. విద్యార్థులు ఆటలాడుకునే గ్రౌండ్లో కూడా చెత్తాచెదారం, భయంకరమైన తుప్పలతో నిండి ఉన్నది. అసలే వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబల్లె అవకాశం ఎక్కువగా ఉండటంతో అపరిశుద్ధత వాతావరణం ఉండడంవల్ల విద్యార్థులు తల్లిదండ్రులు భయాందోళన గురవుతున్నారు. స్థానిక మీడియా ప్రతినిధులు వివరాల కోసం అని వెళ్తే వాళ్లని చూసి చెత్తాచెదారం శుభ్రం చేయడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మంచినీటి ఆర్ఓ ప్లాంట్ గురించి వైస్ ప్రిన్సిపల్ని వివరణ అడగగా పొంతనలేని సమాధానం చెబుతున్నారు. గత వేసవి సెలవులకు ముందే ఆరో ప్లాంట్ రిపేర్ వచ్చిందని రిపేర్ చేయమని సంబంధిత పై అధికారులకు ఫిర్యాదు చేయగా ఇప్పటికీ వారు స్పందించలేదని ఆమె తెలిపారు. ఇప్పటికైనా విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా చేయాలని





పలువురు కోరుచున్నారు. విద్యార్థులకు ఇచ్చే గుడ్లు, అరటి పళ్ళు నాసిరకమైనవి అందించడం మీడియా కంటపడింది. దీనిపై వైస్ ప్రిన్సిపాల్ ను వివరణ కోరగా ఆమె సమాధానం దాటివేశారు. అనంతరం వంటశాలలో భోజనాల అనంతరం చేతులు శుభ్రం చేసుకునే కుళాయిల నుంచి నీరు నిరాకటంగా వృధాగా నీరు పోతున్న సిబ్బంది పట్టించుకునే దాఖలాలు కనబడలేదు. ఇప్పటికైనా ప్రభుత్వ రాజకీయ నాయకులు ప్రత్యేక దృష్టి సారించవలసిందిగా ఎంతైనా ఉంది. భావితరాలకు మేధావులు అందించే గురుకుల పాఠశాలలో ఇలాంటి అపరిశుభ్రత నెలకొనడం ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది.



### డయేరియాపై
## అప్రమత్తంగా ఉండాలి

**ఏలేశ్వరం,ప్రతిపాడు, విశ్వం వాయిస్ న్యూస్ :**

ప్రస్తుత కాలంలో డయేరియా కేసులు ఎక్కువవుతున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్తిపాడు సిహెచ్ సూపరెంట్ వైద్యురాలు సౌమ్య జాగ్రత్తలు తెలియజేశారు. ఈ మేరకు ఆమె విశ్వం వాయిస్ న్యూస్ రిపోర్టర్ తో మాట్లాడుతూ. డయేరియా సంబంధించిన వారు ముందుగా విరోచనాలు, వాంతులతో మొదలవుతుందని అన్నారు. ఈ రకమైన లక్షణాలు ఉన్నట్లయితే ముందస్తుగా హైడ్రేషన్, మరియు మందులు ఇచ్చినట్లయితే వారిని ప్రమాదంలోకి వెళ్లకుండా నివారించవచ్చని అన్నారు. ఈ వ్యాధి ముదిరి అధికమైనట్లయితే వెంటనే వైద్యాధికారిని సంప్రదించాలని అన్నారు. డయేరియా ఎటువంటి సందర్భాలలో వ్యాపిస్తుందనేది మనం తెలుసుకోవాలి. అదేమిటంటే ప్రస్తుతం ఉన్న వర్షాకాలపు సీజన్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తినే ఆహార పదార్థాలు వేడివేడిగా తీసుకోవాలని అన్నారు. బయట అమ్మే పదార్థాలపై దుమ్ము, ధూళి పడటం అలాగే ఒకే రకమైన వంట నూనెను పదేపదే వాడడం ద్వారా ఈ వ్యాధి సంభవించే అవకాశాలు ఉన్నాయని అన్నారు. డ్రైనేజీలలో నీరు నిలవ ఉండడం, డ్రైనేజీలు తెరచి ఉండడంవలన వ్యాధి సంభవించే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. ఎవరికైనా విరోచనాలు, వాంతులు లక్షణాలు కనిపించిన ఎడల వెంటనే వైద్యాధికారిని సంప్రదించాలని కోరారు. సివియర్ డయేరియాలోకి వెళ్ళినప్పుడు మనిషి డిహైడ్రేషన్ అవుతాడో అలాంటి సమయంలో అటువంటి రోగం కిడ్నీలపై ప్రభావం చూపించి అనంతరం మరణానికి దారి తీస్తుందని అన్నారు. మనిషి శరీరంలో ని విరేచనాలు, వాంతులు ద్వారా ఎలక్ట్రోలైట్స్ బయటికి పోతాయని అన్నారు. డయేరియా సోకిన వ్యక్తికి ఓఆర్ఎస్ ను అందించడం ద్వారా ఎలక్ట్రోలైట్స్ తగ్గుముఖం పట్టకుండా ఉంటాయి. ఇంటిలోనే చక్కగా ఓఆర్ఎస్ ను తయారు చేసుకోవచ్చు అది ఎలా అంటే గోరువెచ్చని నీటిలో కాసంతో ఉప్పు పంచదార నిమ్మకాయ కలుపుకున్నట్లయితే అది ఓఆర్ఎస్ గా పని చేస్తుంది. గ్రామస్థాయిలో ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. డయేరియా వ్యాపించకుండా మొదటి స్టేజ్ లోనే గుర్తించి సమీప డాక్టర్ సలహాలు తీసుకుని అక్కడితో నిలిపివేయాలని ఆమె కోరారు.

### యువత మాదక ద్రవ్యాలకు
## దూరంగా ఉండాలి



**ఏలేశ్వరం, జూన్ 27 ,విశ్వం వాయిస్ న్యూస్ :** ఏలేశ్వరం: యువత మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి సునీత పిలుపునిచ్చారు. కళాశాల విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంలో భాగంగా మారకద్రవ్యాల వినియోగం తరలింపు పై నిర్వహించిన ఎస్సే రైటింగ్ విజేతలకు ఆమె బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి పి రాజ్ కుమార్, రెండో బహుమతి యు సుసన్నారాణి మూడో బహుమతి యు మహేష్ లు గెలుపొందినట్లు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రగడ ప్రయాగమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామారావు, శ్రీలక్ష్మి, సురేష్, శివ ప్రసాద్, మదీనా, బంగార్రాజు, పుష్ప, సిబ్బంది ఉన్నారు.

### మానవీయ వృద్ధాశ్రయంలో
## నవీన్, స్వర్ణలత దంపతుల సేవలు



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :**

సీ.సీ.ఎం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్రదర్ డి.నవీన్, స్వర్ణలత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా రాజమండ్రిలో మానవీయ వృద్ధాశ్రయంలో వృద్దులందరికి భోజనాలు పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా సి.సి.ఎం చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ డా.ద్వారపూడి శ్రీను మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో దైవా సేవ చేస్తున్న దైవాసేవకుడు బ్రదర్ డి.నవీన్ స్వర్ణలత దంపతులు వారి పెళ్లి రోజు సంధర్భంగా రాజమండ్రిలో ఉన్న మానవీయ వృద్ధాశ్రయంలో వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేయడం చాల సంతోషంగా ఉందన్నారు. ఈ మధ్య కాలంలో నవీన్ తల్లి భారతమ్మ స్వర్గస్తులైనారు నవీన్ తన తల్లిని జ్ఞాపకం చేసుకుని, తమ పెళ్లి రోజు సందర్భంగా వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేశారన్నారు. ఇలాంటి మంచి మనసు అందరికీ వుండాలన్నారు. సి సి ఎం చారిటబుల్ ట్రస్ట్ తరుపున నవీన్ ,స్వర్ణలత దంపతులకు హృదయ పూర్వక వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు మానవీయ వృద్ధాశ్రయం నిర్వాహకుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ పాస్టర్ నవీన్, స్వర్ణలత వారి పెళ్లి రోజు సందర్భంగా మా ఆశ్రమంలో ఉన్న వృద్ధులను.జ్ఞాపకం చేసుకుని సి.సి.యమ్ చారిటబుల్ ట్రస్టు వారు భోజనాలు ఏర్పాటు చేయడం చాల సంతోషంగా ఉందన్నారు. ఆదరణలేని మాలాంటి వారికి మీ వంతు సహాయ సహాకారాలు అందించాలని కోరారు.



## గోదావరిలో దూకి మహిళ ఆత్మహత్యాయత్నం

**సినీ పక్కిలో పడవపై వేగంగా వచ్చి కాపాడిన జాలర్లు.. హ్యాట్సాఫ్ పోలీస్**





**రాజమహేంద్రవరం ,విశ్వం వాయిస్ న్యూస్ :** కుటుంబ కలహాల నేపథ్యంలో దూడల నాగలక్ష్మి 40 సంవత్సరాల వయస్సు గల ఆమె రాజమండ్రి రోడ్ కమ్ రైల్ బ్రిడ్జి పై నుండి గోదావరిలోకి దూకి ఆత్మహత్యకి పాల్పడింది. మహిళ గోదావరిలోకి దూకుచుండగా చూసిన వాహన చోదకులు పోలీసులకు ఫోన్ చేయగా వెంటనే స్పందించి. సదరు మహిళను జాలర్లు సహాయంతో కాపాడారు. పిమ్మట స్టేషన్ కి తరలించి ఆ మహిళకు కౌన్సిలింగ్ ఇచ్చి బంధువులకు అప్పగించారు. పడవపై వేగంగా జాలర్లు వచ్చిన తీరు. రక్షించిన తీరు..పోలీసులు స్పందించిన తీరుకు స్థానికులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రాజమండ్రి టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రత్తయ్య మరియు కానిస్టేబుల్ లీల కుమార్ .. ఫోన్ కాల్ కి స్పందించి వెంటనే మహిళను జాలర్ల సహాయంతో రక్షించడం అత్యద్భుతం అని పలువురి ప్రశంసించారు.

### జులై 4 నుంచి 18వరకు శ్రీ మహాలక్ష్మిపీఠంలో
## శ్రీవరాహిదేవి గుప్త నవరాత్రులు

**శత్రు సంహారం కోసం, రాజకీయ రాజ్యాధికారం కోసం, తాంత్రిక ప్రయోగ దోష నివారణకు నిత్యార్చన,శాంతి హెూమాలు**

**గోడపత్రిక ఆవిష్కరించిన చిన్నవేంకన్న బాబు స్వామీజీ, జాతీయమహిళా కార్యదర్శి ముదునూరి వేంకటలక్ష్మి**





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆషాడ మాసంలో శ్రీ వరాహి గుప్తా నవరాత్రులు పురస్కరించుకుని గాడాల శ్రీ మహాలక్ష్మి సమేత చిన్నవెంకటేశ్వరస్వామి పీఠంలో జూలై 4వ తేది ఉ.10:30 నుండి 18వ తారీకు ఉ.9 గంటల వరకు శ్రీ మహాలక్ష్మి అమ్మవారు శ్రీవరాహి దేవిగా భక్తులకి దర్శనం ఇస్తారు. ఈ దర్శనార్థం రాష్ట్ర రాష్ట్రాల నుంచి ఆషాడ మాసంలో భక్తులు పెద్ద సంఖ్యలో పీఠంకు తరలివస్తారని,భక్తుల కోరికలు నెరవేర్చే అమృతవల్లిగా ఈగుప్త నవరాత్రులు నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి గురుగోవిందా తంత్ర, రాజగురు డా.శ్రీమాన్ డాక్టర్ చిన్నవేంకన్నబాబు స్వామీజీ చెప్పారు. ఈమేరకు గుప్తా నవరాత్రుల గోడ పత్రికను రాజమండ్రి తిలక్ రోడ్డు సాయిబాబా గుడి ప్రక్కన ఉన్న ఆధ్యాత్మికపరురాలు ముదునూరి వేంకటలక్ష్మి(రాజు లక్ష్మి) నివాసం సాయి మాన్షన్ లో శుక్రవారం శ్రీమాన్ చిన్నవేంకన్నబాబుస్వామీజీ మరియు ముదునూరి వేంకటలక్ష్మి (రాజులక్ష్మి) ఆవిష్కరించారు. సర్వేజనా సుఖినోభవంతు చారిటబుల్ ట్రస్టు,మనగుడి మనసేవ భారతీయ ఆధ్యాత్మిక సేవాసమితి జాతీయ చైర్మన్ మాతా దుర్గా వేంకట హేమావతి, జాతీయ వైస్ చైర్మన్ సింగంశెట్టి మైహితోష్, జాతీయ సహాయ కార్యదర్శి మద్ది శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి పడాల వీర వెంకటసత్యనారాయణ(పండు) తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చినవెంకన్నబాబు స్వామిజి మాట్లాడుతూ శత్రు సంహారం కోసం, రాజకీయ రాజ్యాధికారం కోసం, తాంత్రిక ప్రయోగ దోష నివారణకు నిత్యార్చన,శాంతి హెూమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతిరోజూ అమ్మవారికి తెల్లవారుజామున 4:30 నుండి 6:30 వరకు వివిధ పత్రములతో అర్చనలు చేస్తామన్నారు. అలాగే ప్రతిరోజు సాయంత్రం 7గంటల నుండి 9గంటల వరకు,శాంతి హెూమాలు చేస్తామన్నారు. 18వ తేదీ ఉ.6నుండి 9గంటల వరకు భక్తులందరికీ అమ్మవారి ఎడమ చెవిలో వారి కోరికలు చెప్పుకునే అవకాశం కల్పిస్తామని తెలిపారు.

మహాద్భుత అవకాశాన్ని ప్రతి ఒక్కరూ కూడా వారి కష్టాల్ని అమ్మవారికి విన్నవించు కుని అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని స్వామీజీ కోరారు. జాతీయ వైస్ చైర్మన్ సింగంశెట్టి మైహితోష్ మాట్లాడుతూ తమ పీఠంలో ఆషాఢమాసంలో నిర్వహించే శ్రీ వరాహిదేవి అమ్మవారి గుప్త నవరాత్రుల్లో రాష్ట్ర వ్యాప్తంగాను, ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుంటారని చెప్పారు. సకల విద్యా ప్రాప్తికి, ఉద్యోగ సిద్ధికి, వివాహం కోసం, సంతానసిద్ధికి, భూలాభం కోసం, స్వగృహం కోసం నిర్వహించే ఈ గుప్త నవరాత్రుల్లో శ్రీ వరాహిదేవిని దర్శించుకున్నవారికి అమ్మవారి అనుగ్రహంతో ఆటంకాలు తొలగి కోరిన కోరికలు తీరుతాయని,సర్వ మనోవాంఛలు నెరవేరతాయని తెలిపారు. భక్తులు ప్రత్యక్షంగా కాని పరోక్షంగా కాని పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి అనుగ్రహానికి పాత్రులుకావాలని కోరారు.



## బీజేపీతోనే రాజ్యాంగానికి రక్షణ

**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేసి అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తుందంటూ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతో పాటు విపక్ష పార్టీలు చేస్తున్న దుష్ప్రచారంను బీజేపీ నేతలు ఖండించారు. శుక్రవారం బీజేపీ కాకినాడ సిటీ ఇన్చార్జ్ గట్టి సత్యనారాయణ స్వగృహంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో గట్టి సత్యనారాయణ మాట్లాడుతూ 50 ఏళ్ల క్రితం దివంగత పిఎం ఇందిరా గాంధీ తన స్వార్థం కోసం దేశాన్ని చిమ్మ చీకట్లో నెట్టేసిందన్నారు. ఎమర్జెన్సీ పేరుతో వారికి వ్యతిరేకంగా ప్రతిపక్ష నాయకులను జైలు పాలు చేయడమే కాక పలు రకాల ఇబ్బందులు గురిచేసిందన్నారు. అటువంటి ఎమర్జెన్సీ సంగతులను నేటి యువతకు గుర్తు చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రస్తుత దేశం ప్రపంచంలో మూడో ఆర్థిక వ్యవస్థగా నరేంద్ర మోడీ హయాంలో రూపుదిద్దుకుందన్నారు. ప్రధాని మోడీ చేస్తున్న తీరు పట్ల ప్రపంచ దేశాలలో భారత్ అగ్రగామిగా నిలిచిందన్నారు. అలాగే దేశంలో ఉన్న ఎన్నో సమస్యలను ప్రధాని మోడీ పరిష్కరించి రాజ్యాంగ వ్యవస్థను అనుసరించి దేశ ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. అలాగే కాకినాడ నగరంకు సంబంధించి పేరుకుపోయిన సమస్యలను తెలియజేసి, పరిస్కరించి నగరాన్ని అభివృద్ధిలో నిలిపేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామని సత్యనారాయణ తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు అనపర్తి వెంకటేష్, కొక్కిలిగడ్డ గంగాధర్, పైడా వెంకట నారాయణ, చక్కా రమేష్, గాలిదేవర శేఖర్, షేక్ వల్లీ పాల్గొన్నారు.

### ప్రభుత్వ పథకాలు అమలుకు
## ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి

**సమన్వయం చేసుకుంటూ సహకారం అందించాలి**

**కార్యాలయ ఉత్తర ప్రత్యుత్తరాలు “ఈ-ఆఫీసు” లోనే నిర్వర్తించాలి**

**విధుల నిర్వహణలో అధికారులు జవాబుదారీ తనం కలిగి ఉండాలి**

**జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు , ప్రజా సమస్యల పరిష్కారానికి , ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలు అమలు చేయటం లో అధికారులు సమన్వయం చేసుకోవాలని, పూర్తి స్థాయిలో సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో కలెక్టరు గా బాధ్యతలు చేపట్టిన అనంతరం అధికారులను ఉద్దేశించి కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు వ్యక్తిగత బాధ్యత తీసుకుని జవాబుదారీ తనం కలిగి ఉండాలన్నారు. ఆ దిశలో సమన్వయం చేసుకోవాలని, జిల్లా యంత్రాంగానికి అధికారులు సహకారం అందచేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో ఇకపై ప్రతి ప్రభుత్వ శాఖ నిర్వహించే ఉత్తర ప్రత్యుత్తరాలు “ఈ – ఆఫీసు “ ద్వారా నిర్వహించాలని ప్రశాంతి తెలియ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుని, నిజాయితీ కలిగి పరిష్కారం చూపే బాధ్యత సంబంధిత అధికారులు తీసుకోవలసి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు, ఉత్తర్వులు మేరకు అధికారులు వ్యక్తిగత బాధ్యత తీసుకుని విధులను నిర్వర్తించడం అత్యంత కీలకం అని తెలిపారు. ప్రతికూల వార్తల నేపథ్యంలో ఆయా అంశాలపై విశ్లేషణ చేసుకుని వాటి పరిష్కార మార్గాలు, సమస్య మూలాలు తెలుసుకుని పరిష్కార దిశగా అడుగులు వేయాలని అధికారులకి సూచించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులను పరిచయం చేసుకుంటూ, ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రాధాన్యత కార్యక్రమాల, వాటి అమలు తీరు పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు ఖచ్చితంగా అమలు చేస్తూ, వాటినీ చివరి వ్యక్తి వరకూ చేరడం లో అధికారులు ఉద్యోగులు భాగస్వామ్యం కీలకం అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి ని పలువురు అధికారులు కలిసి శుభాకంక్షలు తెలియ చేశారు..

## కూటమి అభ్యర్థులను ఓడించే
# సత్తా భరత్‌కు లేదు

**రాజమండ్రి లో ఆదిరెడ్డి వాసు నెగ్గడానికి కారణం అప్పారావు తీసుకున్న విధి, విధానాలే కారణం : అనుశ్రీ సత్యనారాయణ**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గురువారం రాజమండ్రి స్థానిక జే. ఎన్ రోడ్డులోని చెరుకూరి కన్వెన్షన్లో కూటమి అభ్యర్థుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగుదేశం,జనసేన ,బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అనుశ్రీ సూర్యనారాయణ మాట్లాడుతూ పార్టీ గెలుపు కి కృషి చేసిన కార్యకర్తలకు, ఎన్డీయే కూటమికి విచ్చేసిన అతిరథ మహారథులకు, నాయకులకు వందనాలు తెలిపారు. ఆదిరెడ్డి వాసు తో కలసి పనిచేయడం మాకు ఆనందాన్ని ఇచ్చింది అన్నారు. రాజమండ్రిలో ప్రతీ కుటుంబం తో ఆదిరెడ్డి కుటుంబం తో ఉన్న సాన్నిహిత్యం ఎక్కువ అని ఎప్పుడు వారి ఇంటి వద్ద సహాయం కోసం కానీ, చదువు, విద్యా, ఆరోగ్యం కోసం వచ్చిన ప్రతీ ఒక్కరికీ పరిష్కారం చూపే విదానం నచ్చింది అని అన్నారు. భరత్ చేసిన అబివృద్ధి లో అవకతవకలు బయట పెడతామని గుర్తుచేశారు. డిపాజిట్లు దక్కదు అనుకున్న భరత్ కు డిపాజిట్లు దక్కింది అదే నన్ను ఆశ్చర్యపడేల చేసింది అన్నారు. పది శాతం ఎక్కువ కష్ట పడి ఉంటే రీల్స్ స్టార్ ను డిపాజిట్ లేకుండా చేసే వారము అన్నారు. పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయాన్ని మేము గౌరవిస్తాము అని అన్నారు. పవన్ కల్యాణ్ అడుగు జాడలలో నే మా పయనం అన్నారు. కూటమి కృషి ఫలించిందన్నారు. ఆదిరెడ్డి కుటుంబంతో కలిసి పని చేయడం తన అదృష్టమన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఆదిరెడ్డి ముందుంటుందన్నారు. అలాగే ఆర్యాపురం బ్యాంక్ మాజీ చైర్మన్ చల్లా శంకరరావు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, ఛాంబర్ మాజీ అధ్యక్షులు దొండపాటి సత్యంబాబు, టిఎన్‌టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు, తాడేపల్లిగూడెం పరిశీలకులు నక్కా చిట్టిబాబు, బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, జనసేన పార్టీ నగర అధ్యక్షులు వై శ్రీను, రాష్ట్ర కార్యదర్శి జామి సత్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు బొమ్ముల దత్తు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి, నగర ఇన్‌ఛార్జ్ యనమల రంగబాబు తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి నేతలంతా పూలమాలలు వేసి నివాళులర్పించారు. కూటమి రాష్ట్ర నాయకులు, పార్లమెంట్ నాయకులు, నగర కమిటీల నాయకులు, వివిధ కమిటీల సభ్యులు,అధిక సంఖ్యలో కార్యకర్తలు, మహిళలు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం పీహెచ్సీలో ఫ్యామిలీ
# ఫిజీషియన్ కార్యక్రమం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రామచంద్రపురం గ్రామ పి హెచ్ సి లో ప్రభుత్వ వైద్యాధికారి ఎన్ రాజు ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలకు ఆరోగ్యం పై కొన్ని సూచనలు సలహాలు తెలియజేశారు. డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ కలరా వంటి వ్యాధులు రాకుండా జాగ్రత్త పడాలని కోరారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఇంటి దగ్గరికి వైద్య సేవలు అందేటట్లుగా ప్రభుత్వం తీసుకుంటున్న భాధ్యతను బట్టి ప్రజలందరూ కూడా ఈ మెడికల్ క్యాంపును సద్విని యోగం చేసుకోవాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వచ్చిన రోగులను పరీక్షించి తగిన మందులు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఎం రాజు ఎం ఎల్ హెచ్ పి రత్న కుమారి ఆశాలు వి లక్ష్మి ఎస్ లక్ష్మి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రిలో తొలిసారిగా
# శారీస్ ఎక్స్‌పో సేల్ ప్రారంభం

**తక్కువ ధరకే అందుబాటులో సరికొత్త వెరైటీస్**

**బెనారస్, బెంగుళూరు, కంచి, సూరత్, ఉప్పాడ మంగళగిరి, నారాయణపేట శారీస్**

**జూలై 6న కిడ్స్ ఫ్యాషన్ షో.. 7న కిడ్స్ డాన్స్ అండ్ సాంగ్స్ కాంపిటీషన్స్**

**9న లక్కీడ్రా ఉంటుంది : శ్రేయాస్ గ్రూప్ అధినేత శ్రీనివాసరావు వెల్లడి**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈనెల 28వ తేదీ నుంచి జులై 9వ తేదీ వరకు 12రోజులపాటు జాంపేట శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి కళ్యాణ మండపంలో శారీస్ ఎక్స్ పో నిర్వహిస్తున్నట్లు శ్రేయాస్ గ్రూప్ అధినేత శ్రీనివాసరావు వెల్లడించారు. సరికొత్త వెరైటీస్ చీరలు తక్కువ ధరలకే అందుబాటులోకి తీసుకొస్తూ, నిర్వహిస్తున్న ఈ ఎక్స్ పో ను నగర ప్రముఖులు చేతులమీదుగా ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. జాంపేట కళ్యాణ మండపంలో గురువారం రాత్రి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రేయాస్ గ్రూప్ తరపున సినిమా ఇండస్ట్రీలో ఈవెంట్స్, ప్రమోషన్స్ నిర్వహిస్తూ, ప్రేక్షకులను థియటర్లకు రప్పిస్తున్నామని గుర్తుచేశారు. జ్యుయలరీ, అగ్రికల్చరల్ వంటి రంగాల్లోకూడా శ్రేయాస్ గ్రూప్ అడుగుపెట్టి, నెలకొక నగరంలో ఎక్స్ పో నిర్వహించాలని నిర్ణయించామని ఆయన చెప్పారు. ఇందులో భాగంగా తొలిసారిగా శారీస్ ఎక్స్ పో రాజమండ్రిలోనే నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. తర్వాత భీమవరం, శ్రీకాకుళం, వైజాగ్, తదితర ప్రాంతాల్లో ఏర్పాటుచేస్తామని శ్రీనివాసరావు చెప్పారు. సెప్టెంబర్ లో యుఎస్ లో 12నగరాల్లో ఎక్స్ పో నిర్వహిస్తామన్నారు. ప్రస్తుతం రాజమండ్రిలో నిర్వహించే ఎక్స్ పోలో కాస్ట్ టు కాస్ట్ సేల్ కింద తక్కువ ధరలకే శారీస్ లభ్యమవుతాయని తెలిపారు. 9స్టాల్స్ ఉంటాయని చెప్పారు. శారీస్ ఎక్స్ పో గురించి స్వాతి మాట్లాడుతూ బెనారస్, బెంగుళూరు, కంచి, సూరత్, ఉప్పాడ మంగళగిరి, నారాయణపేట శారీస్ ఈ ఎక్స్ పో లో తక్కువ ధరలకే అందుబాటులో ఉంటాయన్నారు. భారతీయ సంప్రదాయం లో చీరలకు ప్రత్యేకత ఉందని, మగువలు చీరలంటే ఎంతో ఇష్టపడతారని, చాలామంది వెరైటీ చీరలను, మంచి చీరలను కొనుక్కోవాలని అనుకుంటారని, అలాంటివారందరినీ కూడా దృష్టిలో ఉంచుకుని తక్కువ ధరలకే చీరలను అందుబాటులోకి తెస్తూ ఈ ఎక్స్ పో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎక్స్ పో సందర్భంగా జూలై 6వ తేదీన కిడ్స్ ఫ్యాషన్ షో, 7వ తేదీన కిడ్స్ డాన్స్ అండ్ సాంగ్స్ కాంపిటీషన్స్, 9వ తేదీన లక్కీ డ్రా :నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. ఇందుకు సంబంధించిన అప్లికేషన్స్ జూన్ 28వ తేదీ నుంచి అందుబాటులో ఉంటాయని ఆమె తెలిపారు. బిల్డర్ పూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రేయాస్ శ్రీనివాసరావు ఏ ఈవెంట్ చేసినా అద్భుతంగ ఉంటుందన్నారు. శారీస్ ఎక్స్ పో విజయవంతం కావాలని అయన ఆకాంక్షించారు. తొలుత శారీస్ ప్రదర్శనతో మోడల్స్ అలరించారు.

## సైబర్ క్రైమ్, మహిళలపై జరిగే నేరాలపై
# ప్రత్యేక దృష్టి సారించాలి

**తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ పి. జగదీష్**






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** శుక్రవారం ఉదయం రాజమహేంద్రవరం స్థానిక తూర్పు గోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించిన తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ పి. జగదీష్ నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎస్పీ పోలీసు అధికారులకు ఈ క్రింది సూచనలు ఇచ్చినారు. పెండింగ్ లో ఉన్న కేసులను అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసుల పై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని పరిష్కరించే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని, కన్విక్షన్ రేటును పెంచాలని అన్నారు. డే అండ్ నైట్ బీటులను విస్తరించి సరైన రీతిలో పెట్రోలింగ్ జరిగేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. రౌడీ షీటర్లు మరియు పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలి. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ను పెంచి రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అన్ని రకాల తగిన చర్యలు తీసుకోవాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని మరియు మైనర్ డ్రైవింగ్ చేసే వాహనదారుల యొక్క తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. స్కూల్లు కాలేజీ ల వద్ద ట్రాఫిక్ రెగ్యులేషన్ పై తగిన సలహాలు సూచనలు ఇచ్చినారు. సైబర్ క్రైమ్, సోషల్ మీడియా, యాంటీ డ్రగ్స్ మరియు మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాలు, నాటు సారా, గంజాయి మొదలైన అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఓపెన్ డ్రింకింగ్ చేసేవారిని ఉపేక్షించమని ఉపేక్షించబోమని అట్టి వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపాలచాలని ఉత్తర్వులు ఇచ్చినారు. ప్రతి సోమవారం నిర్వహించే పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రస్సెల్ సిస్టంకు వచ్చే ఫిర్యాదు లపై నిర్ణీత సమయంలోపు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లాలో సార్వత్రిక ఎన్నికల విధులలో అప్రమత్తంగా విధులు నిర్వర్తించి ఎన్నికలు విజయవంతంగా జరిగేందుకు కృషి చేసిన జిల్లా పోలీసు అధికారులకు ప్రశంసా పత్రాలు మరియు క్యాష్ రివార్డులను జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేసారు. ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీ(లా అండ్ ఆర్డర్) పి. అనిల్ కుమార్ , అడిషనల్ ఎస్పీ (క్రైమ్స్) టి. సర్కార్, డి.ఎస్.పి( ఎస్ బి) డి. ప్రభాకర్, జోనల్ డిఎస్పీలు,సర్కిల్ ఇన్స్పెక్టర్లు,సబ్ ఇన్స్పెక్టర్లు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు రోటరీ ఐకాన్స్
# మిస్ రాజమహేంద్రవరం కాంటెస్ట్

**యువతులు ఉత్సాహంగా పాల్గొనాలని తీగెల రాజా పిలుపు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ న్యూస్ :**
రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్స్ ఆధ్వర్యంలో రోటరీ ఐకాన్స్ మిస్ రాజమహేంద్రవరం కాంటెస్ట్-2024కు ఆడిషన్స్ ఈరోజు 29వ తేదీ శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు స్థానిక జె.ఎన్ రోడ్‌లో ఉన్న డి1 కన్వెన్షన్ సెంటర్లో నిర్వహిస్తున్నట్టు అధ్యక్షుడు తీగెల రాజా వెల్లడించారు. రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్స్ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళలను, క్రీడలను ప్రోత్సహిస్తున్నామని, అదే ఒరవడితో ఈ కార్యక్రమానికి ప్రధాన స్పాన్సరగా వ్యవహరిస్తున్న జెడ్‌మాల్ సహకారంతో శ్రీకారం చుట్టామన్నారు. స్థానిక సోమాలమ్మ గుడి రోడ్‌లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. తీగెల రాజా మాట్లాడుతూ సంఘ సంస్కర్త, యుగ పురుషుడు కందుకూరి వీరేశలింగం మహిళాభ్యున్నతికి శ్రీకారం చుట్టిన చారిత్రాత్మక రాజమహేంద్రవరం గడ్డపై కళలకు నిలయంగా ఉన్న ఈ ప్రాంతంలో మిస్ రాజమహేంద్రవరం ఆడిషన్స్ జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగిందని సుమారు 300 వరకు ఎంట్రీలు వచ్చాయని, ఈనెల 29వ తేదీ వరకు అవకాశం ఉన్నందున ఇంకా ఎక్కువ మంది యువతులు కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సంప్రదించాల్సిన వారు ఈ నెంబర్ కి ఫోన్ చేయండి 9052077377 వచ్చే నెల 20వ తేదీన ఆనం కళాకేంద్రంలో ఫైనల్ జడ్జిమెంట్‌లో విజేతగా నిలిచిన వారికి క్రౌన్‌తో పాటు కన్సోలేషన్ బహుమతిని మిస్ ఇండియా వరల్డ్ -2023 నందిని గుప్తా చేతుల మీదుగా అందచేస్తామన్నారు. కార్యక్రమ నిర్వాహకుడు పి.రఘునాథ రాజు మాట్లాడుతూ బ్యూటీ కాంటెస్ట్ అంటే బ్యాడ్ ఇంపాక్ట్ అనే అభిప్రాయం ఉందని, దాన్ని పాగోట్టాలనే ఉద్దేశ్యంతో యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఫ్యాషన్ సెగ్మెంట్‌లో ఎదగాలనుకునే వారికి ఈ కార్యక్రమం దోహదపడు తుందన్నారు. మోడలింగ్ కంపెనీలకు రిఫరెన్స్ ఇచ్చి వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించేందుకు సహకరిస్తామన్నారు. సమావేశంలో రోటరీ క్లబ్ అప్ కమింగ్ ప్రెసిడెంట్ యిమ్మని వెంకట్, అనుకుమార్, ఎస్‌టి కుమార్, నవీన్, గ్రంథి రాజా, రేణుక, లావణ్య, జడ్‌మాల్ అధినేత రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఫోటోలు
# పంచాయితీలో ఏర్పాటు చేయండి



**కొత్తపేట జూన్ 28.విశ్వం వాయిస్ న్యూస్**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం కొత్తపేట మండలం మోడేకుర్రు గ్రామంలో టిడిపి ప్రభుత్వం పై పెట్టుకున్న ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు టిడిపి జనసేన నాయకులంతా కలిసికట్టుగా పనిచేస్తామని మోడేకుర్రు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు బొక్క వెంకట కుమార్ అలాగే ప్రస్తుత ఎంపీటీసీ రెడ్డి శ్రీను జనసేన గ్రామ అధ్యక్షులు కోటిపల్లి పండు అన్నారు. అదేవిధంగా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి పంచాయతీలో తన ఫోటోతో పాటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఫోటో కూడా ఉంచాలని ఆదేశాలు ఇవ్వడంతో గ్రామంలో చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఫోటోలు పంచాయితీలో ఏర్పాటు చేయడం జరిగింది అని తెలియజేశారు.

# జిల్లాలో పనిచేసిన కాలం ఒక ప్రత్యేక స్థానం కలిగి ఉంది

**ఇక్కడి ప్రజలు, అధికారుల సిబ్బంది సహకారం మరుపురాని ఘట్టం : రిలీవైన కలెక్టరు మాధవీలత**



రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:
తూర్పు గోదావరి జిల్లాలో పనిచేసిన రెండు ఏళ్ల, రెండూ నెలల కాలం నా సర్వీస్ లో మరుపురాని ఘట్టంగా డా ఏ. మాధవీలత పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ గా రెండు సంవత్సరాలు పైగా పనిచేసిన డా కె మాధవీలత కు గురువారం సాయంత్రం స్థానిక పోలీస్ కన్వెన్షన్ సెంటర్లో వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ పి. జగదీష్, జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్, మునిసిపల్ కమిషనర్ కె దినేష్ కుమార్, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, జిల్లా రెవిన్యూ అధికారి జి నరసింహులు, ఆర్డీవో ఏ చైత్ర వర్షిణి, పలువురు జిల్లా అధికారులు, డివిజన్, మండల స్థాయి అధికారులు, పోలీసు అధికారులు, వివిధ శాఖల అధికారులు, కలక్టరేట్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కె . మాధవీలత మాట్లాడుతూ, జిల్లాలో కలెక్టరు గా పనిచేసిన కాలంలో టీం తూర్పు గోదావరి జిల్లా గా జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపే క్రమములో సంపూర్ణ సహకారం అందించిన అధికారుల నుంచి దిగువ స్థాయి సిబ్బంది వరకు ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తి తో తూర్పు గోదావరి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందలని అభిలాష వ్యక్తం చేశారు. కొత్త జిల్లా ఏర్పాటు సమయం నుంచి తదుపరి ఎన్నికల ప్రక్రియ లో , ప్రకృతి విపత్తుల నివారణ సందర్భంలో సమన్వయం చేసుకుంటూ జిల్లాను అగ్రగామిగా నిలవడం లో అందరి భాగస్వామ్యం మరపురాని ఘట్టాలుగా మధురస్మృతులు కలెక్టరు మాధవీలత గుర్తు చేసుకున్నారు. బంగారు కొండ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం లో అధికారులు, ఉద్యోగులు భాగస్వామ్యం మరపురాని సందర్భం గా పేర్కొన్నారు. కలెక్టర్ మాధవీ లత ఆధ్వర్యంలో చేపట్టిన పనులకు విజవయవంతం చెయ్యడంలో వారు చూపిన దిశా నిర్దేశనం భవిష్యత్తులో ఎంతో ఉపయుక్తం ఉంటుందని వక్తలు పేర్కొన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సన్నాహాలు ఏర్పాట్ల సమయంలో ముందస్తు కార్యాచరణ, ప్రణాళిక సిద్ధం చెయ్యడం ద్వారా తనదైన ముద్ర వెయ్యడం జరిగిందన్నారు. రెవిన్యూ, పోలీసు అధికారులు మధ్య సమన్వయం చేసుకుంటూ జిల్లాను అగ్రగామిగా నిలవడం లో కలెక్టరు మాధవీలత చొరవ అభినందనీయం అని ఎస్పీ పి జగదీష్ తెలిపారు. ఇన్చార్జి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ మాట్లాడుతూ, కలెక్టరు మాధవీలత నాయకత్వం లో టీం తూర్పు గోదావరి జిల్లా గా అన్ని రంగాల్లో, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల్లో అగ్రస్థానంలో నిలవడంలో ప్రతి అడుగులో దిశా నిర్దేశనం చెయ్యడం జరిగిందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి. జగదీష్, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజభరత్, మున్సిపల్ కమీషనర్ కె. దినేష్ కుమార్, డి ఆర్ ఓ జి. నరసింహులు,ఆర్ డి ఓ ఏ. చైత్ర వర్షిణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్. మాధవరావు, ఎస్ ఈ ఆర్ డబ్ల్యు ఎస్ డి. బాల శంకరరావు, డి ఎల్ డివో పి. వీణా దేవి,వి. శాంతమణి పలువురు జిల్లా శాఖా అధికారులు ఎస్ సుభాషిణి, వాసుదేవరావు,బి బాలస్వామి, సీహెచ్ శ్రీనివాస్,ఐ కాశయ్య, రెవిన్యూ ఉద్యోగులు బాపిరాజు, క్రాంతి ప్రసాద్, తాహసిల్దార్ నాగభూషణం, తహసీల్దార్లు, ఎంపిడిఓ, తదితరులు పాల్గొన్నారు.

# మీఅందరికీ అందుబాటులో ఉంటా.. మీకు సేవ చేసుకుంటా

## రాజానగరం నియోజకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞతలు..నియోజకవర్గ ప్రజల అవసరాలను తీర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : బత్తుల బలరామకృష్ణ



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం నియోజవర్గం కోరుకొండ మండల కేంద్రం జనసేన పార్టీ కార్యాలయం నందు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. బత్తుల విలేకరులతో మాట్లాడుతూ నాపై ఉన్న ఎంతో నమ్మకంతో రాజానగరం నియోజకవర్గ ప్రజలు అధిక మెజార్టీతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా నని అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేందుకు నిరంతరం కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం రాజానగరం నియోజకవర్గాన్ని 3 రూపాయల అప్పుల్లో ముంచేసిందని అన్నారు. ఏ అభివృద్ధి కార్యక్రమం చేద్దామన్నా మొత్తం ఖజానాలను ఖాళీ చేశారని ఆరోపించారు. ఇప్పటికే పూర్తిస్థాయిలో రాజానగరం నియోజవర్గానికి చెందిన అన్ని డిపార్ట్మెంట్లతో మాట్లాడటం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలో జరిగిన కాంట్రాక్ట్ వర్కుల బిల్లులు 216 కోట్లకు పైగా బిల్లులు పెండింగ్లో ఉన్నాయని ఆరోపించారు. గత నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రజలను మభ్య పెట్టారే గాని ప్రజలకు ఏ పని పూర్తిగా చేయలేదని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సాగునీరు అందించే పంపులు ఒకటి మాత్రమే పని చేయగా గత కొన్ని సంవత్సరాలుగా మిగిలిన రెండు పంపుల మరమ్మత్తులు. నేటికీ నోచుకోని సందర్భాలు ఎదురయ్యాయని అన్నారు. కాజేరు నుండి సీతానగరం వరకు గల ప్రధాన రహదారి కాంట్రాక్టర్ కు చెల్లించవలసిన బిల్లులు 16 కోట్ల పెండింగ్ లో ఉండేలా గత వైకాపా ప్రభుత్వం చేసిందని అన్నారు. రహదారి పనులు ఎక్కడికక్కడే కుప్పలు కుప్పలుగా మిగిలి ఉన్నాయని అన్నారు. పైపై మెరుగులు దిద్ది సీతానగరం రహదారి పనులు మేమే పూర్తి చేసామని హడావిడి మాత్రమే చేశారని ఆరోపించారు. రైతులకు ధాన్యం బిల్లులు నేటికీ ప్రభుత్వం ఇవ్వని సందర్భాలు ఎదురయ్యాయని అన్నారు. కోరుకొండ నుండి ముగ్గళ్ళ రోడ్డు పనులు నేటికి పూర్తి కాలేదనిఆరోపించారు. గత వైకాపా ఎమ్మెల్యే ఏ పని చేసినా గ్రాఫిక్స్ చూసించి హడావిడి మాత్రమే చేశారని అన్నారు. ఎన్ ఆర్ యన్ ఉద్యోగులకు జీతాలు పెండింగ్లో పెట్టారని వేటికి ఉపాధి కూలీలకు డబ్బులు వేయని సందర్భాలు ఎదురయ్యాయని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామపంచాయతీ వందు డబ్బులను ఊర్చేసారని అనుమతులు లేకపోయినా నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. వాటన్నిటినీ వెలికి తీసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ కోట్ల రూపాయలను వెచ్చించి అభివృద్ధి చేయాల్సి ఉందని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన మంచినీటి కొరతను తీర్చేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పంచాయతీలలో రోడ్లు ఇప్పటికే పూర్తిగా పాడైపోయాయని వాటిని అభివృద్ధి చేసేందుకు తగిన కృషి చేస్తున్నామన్నారు. తొర్రిగడ్డ, పురుషోత్తపట్నం పంపింగ్ స్కీములను పూర్తిగా మరమ్మతులు చేసి రైతులకు సకాలంలో నీరు అందిస్తామని అన్నారు. ఇరిగేషన్ కాలువలు పూడిక తీతలు తీయించి చివరి ఎకరాకు నీరు అందేలా అధికారులతో ఇప్పటికీ చర్చలు జరపడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం చేయలేకపోయిన ములకల్లంక బ్రిడ్జి, కాజ్ వే పనులు కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుందని అన్నారు. నియోజకవర్గంలో గంజాయి, డ్రగ్స్, బ్లేడ్ బ్యాచ్ లను నిలుపుదల చేయడానికి ఉక్కు పాదం మోపడం అన్నారు. నన్నయ యూనివర్శిటీ నందు గీత ఎమ్మెల్యే బంధువైన సొంత మామను పెట్టి ఎన్నో అక్రమాలకు పాల్పడిన సందర్భాలు ఉన్నాయని వాటన్నిటినీ త్వరలోనే వెలికి తీసి ప్రజల ముందు పెట్టడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. రియల్ ఎస్టేట్ పేరుతో గీత ఎమ్మెల్యే అనుచరులు ఎన్నో భూ కుంభకోణాలకు పాల్పడ్డారని ఆరోపించారు. వాటన్నిటిని వెలికి తీసి ప్రజలకు న్యాయం చేస్తామన్నారు. పురుషోత్తపట్నం కాలువకు తమ రైతుల పంట భూములను ఇచ్చిన 98మంది రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. కోరుకొండ నరసింహస్వామి రాజగోపురం మాయాజాలం పేరుతో చిన్న జీయర్ స్వామిని వాడుకున్నారని అన్నారు. నరసింహ స్వామి రాజగోపురం ఏర్పాటుకు కూటమి ఆధ్వర్యంలో అన్ని విధాలుగా కృషి చేస్తానన్నారు. నియోజవర్గంలో గ్రామ గ్రామాన పంచాయతీలకు మెరుగైన మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే అన్ని విధాలుగా తగిన ప్రణాలికలను చంద్రబాబు నాయుడు. పవన్ కళ్యాణ్. లోకేష్ దృష్టిలో పెట్టడం జరిగిందని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన వృద్ధులకు పెన్షన్ జూలై నెలలో 4000 వేలు వాటిలో 3000 వేల రూపాయలను ఆదనంగా కలిపి అందించడం జరుగుతుందని ఆన్నారు. కూటమి ప్రభుత్వంలో రాబోయే రోజుల్లో పేద ప్రజలకు మంచి సరిపాలన అందుతుందని అన్నారు. రఘుదేవపురం గ్రామం నందు 30 పడకల హాస్పటల్ ను కూటమి ప్రభుత్వంలో నిర్మించడం జరుగుతుందని అయన అన్నారు.

---

### టీడీపి నూతన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు
## కాశీ నవీన్ కుమార్ శుభాకాంక్షలు



**మంగళగిరి, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, విశాఖ జిల్లా గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు యాదవ్‌ను మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సంసాని ప్రసాద్, రాపాక నరేష్, మేకా విజయ్ లు కూడా ఆయన వెంట ఉన్నారు.

### తల్లిదండ్రులకు పిల్లలు
## భద్రత కల్పించాలి




**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు పిల్లలు భద్రత కల్పించాలని సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు బుద్ధ రాజు సత్యనారాయణ రాజు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ లో బోటుక్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కొందరు ఖర్చులు భరించలేక, సేవలు చేయలేక తల్లిదండ్రులను చూడడం లేదన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా తల్లిదండ్రులను చూసే బాధ్యత పిల్లలపై ఉందని బుద్ధ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, అడబాల రత్న ప్రసాద్, రేలంగి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

### ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్
## రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక



**కాకినాడ సిటీ,విశ్వం వాయిస్ న్యూస్ :** 18వ ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభలు గురువారం గుంటూరులో జరిగాయి. మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ కొత్త కార్యవర్గం ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీలో జి జి హెచ్ కాకినాడ బ్రాంచ్ నాయకులు బుడ్డిగ స్వామి బాబు రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కట్టిమేను మోహన్ రావు, వట్టిప్రోలు ప్రసన్ కుమార్ ఎన్నికయ్యారు. రాష్ట్ర కమిటీ సభ్యులకు కాకినాడ బ్రాంచ్ కమిటీ సభ్యులకు ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపినారు. వైద్య ఉద్యోగుల సమస్యల సాధనకే కృషి చేస్తామని పేర్కొన్నారు.

---

### మంత్రి నాదెండ్ల ను మర్యాద పూర్వకంగా
## కలిసిన అనుశ్రీ సత్యనారాయణ



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక కాకినాడ జి.ఆర్.టి కన్వెన్షన్ హాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లైస్ మంత్రి నాదెండ్ల మనోహర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన పార్టీ రాజమండ్రిసిటీ ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ , పెద్దాపురం నియోజకవర్గ శాసనసభ్యులు చిన్న రాజప్ప ,కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమూడి వెంకటేశ్వరరావు (కొండబాబు), కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ ,కాకినాడ జిల్లా ప్రెసిడెంట్ తుమ్మల బాబు, ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ, మరియు పిఠాపురం ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ కలిసిన వారిలో ఉన్నారు.

## నామవరంలో చిన్నారుల భోజనాన్ని పరిశీలించిన బత్తుల
### నాకు బాల్యం గుర్తొచ్చింది.. చిన్నారులతో మాట మతి



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం మండలం నామవరం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ చిన్నారులతో కొద్దిసేపు మాటలు కలిపి ముచ్చటించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి చిన్నారులకు గోరుముద్దలు తినిపించి పలువుని ఆశ్చర్యపరిచారు. శుక్రవారం రాజా నగరం మండలంలోని పలు గ్రామ సచివాలయాలను పరిశీలించి గ్రామస్తులను మర్యాద పూర్వకంగా కలిసి తన విజయానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో నామవరం మీదిగా వెళుతూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కనిపించగానే అకస్మికంగా ఆగి, ప్రభుత్వం చిన్నారులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పిల్లలతో ముచ్చటిస్తూ పలువురికి భోజనాన్ని ఆప్యాయతగా తినిపించారు. ఈ పరిస్థితికి కంగుతున్న చిన్నారుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. చిన్నారులతో గడిపిన ఆనంద క్షణాలు తన బాల్యాన్ని గుర్తు చేశాయని, పులకరించిన తనువుతో ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా బత్తుల సమయస్ఫూర్తికి నియోజకవర్గంలోని ప్రజలను కూడా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పోటీల్లో రాణించాలి

### రాజమహేంద్రవరంలో 10వ ఎపి స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ వుషు ఛాంపియన్‌షిప్ (బాయ్స్ - గరల్స్) పోటీలు ప్రారంభంలో వక్తలు పిలుపు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రస్థాయిలో జరుగుతున్న పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలోనూ రాణించాలని పలువురు వత్తులు పిలుపునిచ్చారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం నగరంలోని చెరుకూరి వీర్రాజు సుబ్బలక్ష్మి కన్వెన్షన్ హాల్లో శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా ఉషూ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవ ఆంధ్రప్రదేశ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్స్ ఉషు ఛాంపియన్షిప్ పోటీలు ప్రారంభమయ్యాయి.ఈ పోటీలను మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరుగుతున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులంతా ఉన్నతంగా తమ ప్రతిభను చాటుకుని రాణించాలని సూచించారు రాష్ట్రస్థాయిలోనూ రాణించాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉషూ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం ఆదిశేషు మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులను ఉత్తమ ప్రతిభ చూపిన వారిని ఎంపిక చేసి వచ్చే నెలలో తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్ లో జరిగే జాతీయ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఉష క్రీడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తక్కువగా ఉందని ఈ మధ్యకాలంలోనే అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ క్రీడను మరింతగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివిధ అసోసియేషన్ల సహకారంతో హర్యానా ఢిల్లీ వంటి రాష్ట్రాలతో పోటీపడేలా క్రీడాకారులను తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ క్రీడకు అంతర్జాతీయంగా ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని ఒలింపిక్స్ లో కూడా ఈ క్రీడను ప్రవేశపెట్టారని ఆయన తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా ఉష అసోసియేషన్ అధ్యక్షులు వాసు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం లో జరగడం సంతోషకరంగమని ఈ రాష్ట్రస్థాయి పోటీలను విజయవంతం చేసేందుకు జిల్లా అసోసియేషన్ తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా ఉసు అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఆర్. సుందరం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సుమారు 112 మంది క్రీడాకారులు పాల్గొన్నారనీ తెలిపారు. రెండు రోజులపాటు ఈ క్రీడలు జరుగుతాయని ఆయన తెలిపారు. పది విభాగాలలో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బి నరసింహారావు, స్టేట్ జాయింట్ సెక్రెటరీ లు టి శ్రీనివాసరావు,ఆర్ శివకుమార్ రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు కే వెంకటేష్, పుర ప్రముఖులు నెక్కెళ్ళ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

---

### సీజనల్ వ్యాధులపై
## అప్రమత్తంగా ఉండాలి



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:**
వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాణిక్ హీలింగ్ వైద్యురాలు ఎం. వరలక్ష్మి పిలుపునిచ్చారు. రమణయ్యపేట రాయుడుపాలెం అంగన్వాడి కేంద్రంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలు పరిసరాల పరిశుభ్రత సక్రమంగా లేకపోతే వ్యాపిస్తాయని ప్రజలకు వివరించారు. చెత్త కుండీలు, టైర్లు, కాళీ కొబ్బరి బొండాలు, పనికిరాని పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, స్వచ్ఛమైన మంచి నీటిని త్రాగాలని, ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, కే. సత్యనారాయణ, అంగన్వాడీ కార్యకర్త అనురాధ, స్థానికులు పాల్గొన్నారు.



### ముందస్తు వరద సహాయక
## చర్యలు చేపట్టండి

**తహశీల్దార్ కు సిపిఎం మండల కమిటీ వినతిపత్రం అందజేత**
**గత ప్రభుత్వంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారు**

ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ : రానున్న వర్షాలు . గోదావరి వరదలలో ముంపుకు గురయ్యే ఎటపాక మండల ప్రజలను ఆదుకోవడం కోసం ముందస్తు వరద సహాయక చర్యలు చేపట్టాలని సిపిఎం ఎటపాక మండల కార్యదర్శి ఐవి అద్వర్యంలో మండల కమిటి సభ్యులు ఎటపాక తహసిల్దార్ శేఖర్ కి వినతిపత్రం అందజేశారు. ఎటపాక మండల తహశీల్దార్ కార్యాలయంలో సిపిఎం బృందం తహశీల్దార్ శేఖర్ ను శుక్రవారం నాడు కలిసి మండల పరిస్థితులను వివరించారు. గతంలో వచ్చిన గోదావరి వరదలకు అనేక గ్రామాలు ముంపునకు గురికాగా వరద బాధితులను ఆదుకోవడంలో, పునరావాసం కల్పించడంలో గత ప్రభుత్వం , అధికారులు పూర్తి వైఫల్యం చెందారని , నిత్యావసర సరుకులను అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని దుయ్యబట్టారు. అటువంటి లోపాలు జరగకుండా బఫర్ స్టాక్ సిద్ధం చేసుకొని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గతంలో సిపిఎం పార్టీ ముంపు గ్రామాలలో స్వచ్ఛందంగా నిత్యావసర సరుకులు , లాంతర్లు , వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి తమవంతు సహకారం అందించామని తెలిపారు. కాబట్టి రానున్న రోజుల్లో వరదలను దృష్టిలో వుంచుకొని ముంపు ప్రజలను ఆదుకోవడంలో ముందస్తు చర్యలు చేపట్టాలని తహశీల్దార్ ను సిపిఎం ఎటపాక మండల కమిటీ డిమాండ్ చేసింది. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు దేగల మాధవరావు , అకిశెట్టి రాము, హుస్సేన్, గడ్డం సుధాకర్ తదితరులు ఉన్నారు.

### మొదటి రోజే నూరు శాతం
## పెన్షన్లు పంపిణీకి కృషి చేయాలి

**ఎంపిడిఓ బి కృష్ణ మోహన్**



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**
స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్స్, డిజిటల్ అసిస్టెంట్స్, గ్రామ పంచాయతీల సిబ్బందికి ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పై హాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ మండలంలో 8 సచివాలయాలలో సిబ్బంది కొరత గుర్తించి సిబ్బంది ఎక్కువగా ఉన్న సచివాలయం నుండి పెన్షన్లు పంపిణీ కి నియమించేలా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఈ రోజు ఉదయమే మ్యాపింగ్ పూర్తి చేసిన మొదటి మండలం గా అల్లవరం నిలిచిందని ఇదే స్ఫూర్తిని జూలై 1 న ఉదయం 6 గం నుండి పింఛన్ల పంపిణీ ప్రారంభించి ఆ రోజే 100 శాతం పూర్తి చేయడానికి కృషి చేయాలని ఆదేశించారు. ఆదివారం బ్యాంకులకు సెలవు అయినందున శనివారం నగదు డ్రా చేసి కార్యదర్శులు వెల్ఫేర్ అసిస్టెంట్స్ ఆ నగదు క్లస్టర్ వారీగా పెన్షన్లు సంఖ్య ఆధారంగా బట్వాడా సిబ్బందికి అందజేయాలన్నారు. బయో మెట్రిక్ పరికరాలు, మొబైల్స్ అన్ని సవ్యంగా పనిచేసేలా ముందస్తు చర్యలు చేపట్టాలని, ఆదేశించారు. మండలంలో గల 23 సచివాలయం ల పరిధిలో మొత్తం 9517 పింఛన్లకు గాను రూ.62772000 లు బ్యాంకులకు ప్రభుత్వం జమ చేయడం జరిగిందని పెన్షనర్లకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా వారి ఇంటివద్దనే సొమ్ము ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ఏ ఇ రవి సంపన్న, ఏ ఓ బి లక్ష్మణ రావు, ఈఓ ఆర్డీ ఎన్ సత్యనారయణ కార్యదర్శులు రాజ్ మోహన్ దుర్గా శ్రీను రామ చంద్ర మూర్తి రవి రాజు జ్యోతి కనకమ్మ సచివాలయం సిబ్బంది మాధవి, బాబ్జీ, లోవ రాజు, అలేఖ్య కల్యాణ్ తులా రాణి తదితరులు పాల్గొన్నారు.



సినీ వాయిస్ CINEMA



# లవ్లీ బ్యూటీ క్లీవేజ్ షో

పుష్కర కాలం క్రితం ఆది సాయి కుమార్ తో కలిసి లవ్లీ సినిమాలో హీరోయిన్ గా నటించిన ముద్దుగుమ్మ శాన్వీ శ్రీవాస్తవ. మొదటి సినిమాతోనే హిట్ కొట్టిన ఈ అమ్మడు కొన్నాళ్ల పాటు సందడి చేసింది. అయితే టాలీవుడ్ లో ఈ అమ్మడికి స్టార్‌డమ్ దక్కలేదు. దాంతో కన్నడ సినిమాల వైపు అడుగులు వేసింది. టాలీవుడ్ లో దక్కని ఆఫర్లు మరియు స్టార్ డమ్ కన్నడ సినీ ఇండస్ట్రీలో ఈ అమ్మడికి దక్కింది. ఏడాదికి ఒకటి రెండు చొప్పున వరుసగా సినిమాలు చేస్తూ దశాబ్ద కాలం పాటు బిజీ బిజీగా కెరీర్ లో ముందుకు సాగుతూ వస్తోంది. ఈ ఏడాది కూడా ఈ అమ్మడు కన్నడంలో ఒకటి మరాఠి లో ఒక సినిమాను చేస్తుంది. సినిమాల ద్వారా తెలుగు ప్రేక్షకులకు దగ్గర కాలేక పోతున్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలతో మాత్రం అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంది. వయసు పెరిగే కొద్ది అందంగా మారుతుంది అన్నట్లుగా ఈ అమ్మడి అందం పెరుగుతూనే ఉంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఈ ఫోటోలు నెవ్వర్ బిఫోర్ అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. క్లీవేజ్ షో అందాలను షేర్ చేసిన ఈ అమ్మడు నడుము నాభి అందాలను చూపిస్తూ కవ్విస్తోంది. ఇంతటి అందం ను టాలీవుడ్ మిస్ అయ్యిందా అంటూ తెలుగు నెటిజన్స్ ఈ అమ్మడి ఫోటోలకు కామెంట్స్ చేస్తున్నారు. ముందు ముందు అయినా ఈ అమ్మడికి తెలుగు లో ఆఫర్లు వస్తాయేమో చూడాలి. ప్రస్తుతానికి కన్నడం లో గ్యాప్ ఇవ్వకుండా సినిమాలు చేస్తున్న శాన్వీ కాస్త గట్టిగా ట్రై చేస్తే కచ్చితంగా టాలీవుడ్ లో కూడా ఆఫర్లు వస్తాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

గోల్డెన్ బ్యూటీ.. అదేనండీ హీరోయిన్ సంయుక్త మీనన్ గురించి అందరికీ తెలిసిందే. ఇప్పటి వరకు ఆమె తెలుగులో నటించిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద మంచి హిట్స్ అయ్యాయి. ప్రస్తుతం తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో వరుస సినిమాలు చేస్తూ బిజీ బిజీగా గడుపుతోంది అమ్మడు. నాన్ స్టాప్ షూటింగ్స్ లో పాల్గొంటూ సినీ ప్రియులను తన చిత్రాలతో అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇటీవల బాలీవుడ్ సినిమాలో నటించే ఛాన్స్ కూడా కొట్టేసింది. సినిమాల్లో ఎంత బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో తన ఫాలోవర్స్ ను అస్సలు డిస్సపాయింట్ చేయదు సంయుక్త మీనన్. ఎప్పటికప్పుడు కొత్త పిక్స్ పోస్ట్ చేస్తూ సందడి చేస్తుంటోంది. క్రమంగా తన ఫాలోవర్స్ ను పెంచుకుంటోంది. క్రేజీ ఔట్ ఫిట్స్ లో మెరుస్తుంటోంది. శారీల్లో ఎక్కువగా అందాలు ఆరబోస్తుంటోంది సంయుక్త మీనన్. తాజాగా పింక్ కలర్ శారీలో సంయుక్త తళుక్కుమంది. ప్లెయిన్ కలర్ శారీ, స్లీవ్ లెస్ బ్లౌజ్ వేసుకున్న బ్యూటీ.. ఓ షాపింగ్ మాల్ కు వెళ్లింది. అక్కడ కాఫీ తాగుతూ ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. సింపుల్ మేకప్ తో, హెయిర్ లీవ్ చేసి కుర్రాళ్లను ఫ్లాట్ చేస్తోంది. వయ్యారంగా కూర్చుని ఫిదా చేస్తోంది. ఓరగా చూస్తూ మాయ చేస్తోంది. ఆమె టాటూ స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తోంది. చెప్పాలంటే గులాబీ రంగు చీరలో సంయుక్త మీనన్ గార్జియస్ గా ఉంది. ప్రస్తుతం ఆమె పిక్స్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ గా మారాయి. పింక్ రోజ్ అంటూ కొనియాడుతున్నారు. బ్యూటినెస్ కు సంయుక్త ఇమేజ్ అని పొగిడేస్తున్నారు. చీరలో సంయుక్త అందాల జాతర అని చెబుతున్నారు.

# మేడమ్ 'సార్' మేడమ్ అంతే

మేడమ్ సార్.. మేడమ్ అంతే అంటూ బ్యూటీని ఆకాశానికెత్తేస్తున్నారు. అమ్మడి నయా పిక్స్ కు లైకుల వర్షం కురిపిస్తున్నారు. తన అందం, అభినయంతో అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత సార్ సినిమాతో భారీ హిట్ ను అందుకుంది మలయాళ కుట్టి. బింబిసార, డెవిల్ సినిమాలతో మంచి హిట్స్ ను ఖాతాలో వేసుకుంది. ప్రస్తుతం తెలుగులో స్వయంభు, బాలీవుడ్ లో మహారగ్ని, మాలీవుడ్ లో అనేక మూవీలు చేస్తోంది.



# సడన్‌గా తప్పుకున్న విశ్వక్

యంగ్ హీరో విశ్వక్ సేన్ డిఫరెంట్ కథలతో మూవీస్ చేస్తూ తనదైన శైలిలో దూసుకుపోతున్నాడు. రీసెంట్ గా గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీతో విశ్వక్ సేన్ ప్రేక్షకుల ముందుకొచ్చాడు. ఈ సినిమా మిక్స్ డ్ టాక్ తెచ్చుకుంది. అయినప్పటికీ విశ్వక్ తన స్టార్ స్టామినాతో బాక్సాఫీస్ వద్ద టార్గెట్ ను ఫినిష్ చేశాడు. ఇక ప్రస్తుతం విశ్వక్ చేతిలో మూడు సినిమాలు ఉన్నాయి. వాటిలో మెకానిక్ రాకీ మూవీ రిలీజ్ షూటింగ్ చివరి దశలో ఉంది. ఈ మూవీలో మీనాక్షి చౌదరి విశ్వక్ సేన్ కి జోడీగా నటిస్తోంది. ఇదిలా ఉంటే విశ్వక్ సేన్ సినిమాలు రిలీజ్ అయ్యే సమయంలో సోషల్ మీడియాలో కొంతమంది కావాలని టార్గెట్ చేస్తూ ఉంటారు. విశ్వక్ సేన్ కూడా వాటిపై సీరియస్ గానే రియాక్ట్ అవుతారు. ఈ సోషల్ మీడియా ట్రోలింగ్ వలన కొన్నిసార్లు స్టార్స్ చాలా ఇబ్బంది పడతారు. తాజాగా కల్కి సినిమా రిలీజ్ కాకుండానే సోషల్ మీడియాలో ఓ వ్యక్తి నెగిటివ్ కామెంట్స్ చేశారు. దీనిపై విశ్వక్ సేన్ కూడా తిరిగి కౌంటర్ ఇచ్చారు. అయితే ఇది కాస్త కాంట్రవర్సీగా మారడంతో విశ్వక్ సేన్ సైలెంట్ అయ్యాడు.



క్రీడా వాయిస్



# షెఫాలీ డబుల్ సెంచరీ

భారత మహిళా క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. టెస్టు క్రికెట్‌లో అత్యధిక స్కోర్‌తో రికార్డులు బద్ధలు కొట్టింది. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ఏకైక టెస్టులో తొలి రోజే ఐదొందలు బాదేసింది. చెపాక్ స్టేడియంలో ఓపెనర్ షఫాలీ వర్మ(205) డబుల్ సెంచరీతో చెలరేగగా.. వన్డే సిరీస్‌లో రెండు సెంచరీలతో మెరిసిన స్మృతి మంధనా(149) భారీ శతకంతో మెరిసింది. జెమీమా రోడ్రిగ్స్(55) సైతం అర్ధ సెంచరీతో కదం తొక్కగా తొలిరోజు ఆటముగిసేసరికి టీమిండియా 4 వికెట్ల నష్టానికి 525 పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. టాస్ గెలిచి కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ బ్యాటింగ్ ఎంచుకోవడంతో ఓపెనర్లు దక్షిణాఫ్రికా బౌలర్లను చితక్కొట్టారు. మంధన్నాషఫాలీ కలిసి తొలి వికెట్‌కు 292పరుగుల రికార్డు భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇది టెస్టుల్లో ఆల్‌టైమ్ రికార్డుగా నమోదైంది. దక్షిణాఫ్రికా బౌలర్లను ఎడాపెడా షాట్స్ కొడ షఫాలీ అంతర్జాతీయ క్రికెట్‌లో తొలి ద్విశతకాన్ని నమోదు చేసింది. చివరకు 205 పరుగుల వద్ద రనౌట్ అయింది. అప్పటికీ టీమిండియా స్కోర్ మూడు వికెట్ల నష్టానికి 411పరుగులు. షెఫాలీ ఔటయ్యాక క్రీజ్‌లోకి వచ్చిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(42నాటౌట్), జెమీమా రోడ్రిగ్స్(55)తో కలిసి వేగంగా ఆడింది. రోడ్రిగ్స్ అర్ధసెంచరీ పూర్తయ్యాక వెనుదిరిగినా.. రిచా ఘోష్(43నాటౌట్) జతగా హర్మన్‌ప్రీత్ సఫారీ బౌలర్లపై విరుచుకుపడి జట్టు స్కోర్‌ను 500 దాటించింది. వీళ్లిద్దరూ ఐదో వికెట్‌కు ఇప్పటికే 75 పరుగులు జోడించారు. దీంతో టీమిండియా తొలి రోజు ఆటముగిసే సరికి 4 వికెట్ల నష్టానికి 525 పరుగులు చేసింది.

# టైటిల్ పోరులో వానతో తంటా..!



ఇండియా-దక్షిణాఫ్రికా మధ్య టీ20 ప్రపంచ కప్ 2024 ఫైనల్ మ్యాచ్ జరగనుండగా వానతో తంటా వచ్చిపడింది..! ఈ ఫైనల్ ఆట బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్, కెన్సింగ్టన్ ఓవల్‌లో జరగనుంది. స్థానిక కాలమానం ప్రకారం ఈ మ్యాచ్ ఉదయం 10 గంటల 30 నిముషాలకు ప్రారంభంకానుంది. భారత కాలమానం ప్రకారం అయితే రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతుంది. టైటిల్ పోరు వేళ జూన్ 29న బార్బడోస్‌లో వర్షం పడే సూచన ఉందని వాతావరణశాఖ తెలిపింది. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ వర్సెస్ సౌతాఫ్రికా ఫైనల్ మ్యాచ్‌కు రిజర్వ్ డే ఉందా ? ఒకవేళ వర్షం కారణంగా మ్యాచ్ రద్దయితే విజేతను ఎలా నిర్ణయిస్తారు ? ఈ ప్రశ్నలు క్రికెట్ అభిమానులను వెంటాడుతున్నాయి. వాతావరణశాఖ వివరాల మేరకు జూన్ 29న బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌లో 78 శాతం వర్షం పడే అవకాశం ఉంది. మ్యాచ్ స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 10 గంటల 30 నిముషాలకు ఆట ప్రారంభమవుతుంది. అయితే.. బార్బడోస్‌లో తెల్లవారుజామున 3 గంటల నుండి ఉరుములతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తెల్లవారుజామున 3 నుంచి 10 గంటల వరకు దాదాపు 50 శాతం వర్షం కురిసే అవకాశం ఉండగా, ఉదయం 11 గంటలకు తుపానుతో కూడిన వర్షం కురిసే అవకాశం 60 శాతం ఉన్నట్లు అక్కడి వాతావరణ శాఖ పేర్కొంది. ఇలాంటి పరిస్థితుల్లో అనుకున్న సమయానికి టాస్ వేసినా మ్యాచ్‌ని మధ్యలోనే ఆపేయడం ఖాయం. మరోవైపు.. 12 నుంచి 3 గంటల వరకు వర్షం కురిసే అవకాశం 40 శాతం లోపే ఉందని, అలాంటి పరిస్థితుల్లో సకాలంలో గ్రౌండ్ గా పూర్తిగా ఆరిపోతే మ్యాచ్‌ని పూర్తి చేయవచ్చన్నారు. వాన ఎప్పుడు పడుతుందో.. ఆ గ్రౌండ్ ఎప్పుడు ఆరుతుందో ?

# ఫైనల్లోనూ అదే జోరు చూపాలి



టి20 ప్రపంచ కప్ ముగింపు దశకు చేరుకుంది. ఫైనల్‌కు చేరిన భారత్, దక్షిణాఫ్రికా జట్లు ఈ టోర్నమెంట్‌లో ఓటమి ఎరుగని జట్లు. దక్షిణాఫ్రికాజట్టు గ్రూప్‌లో నాలుగు, సూపర్8లో మూడు మ్యాచ్‌లతోపాటు గెలిచి.. సెమీస్‌లో ఆఫ్ఘనిస్తాన్‌ను చిత్తుచేసి ఫైనల్‌కు చేరింది. ఇక టీమిండియా విషయానికొస్తే.. ఆ జట్టు గ్రూప్‌లో మూడు మ్యాచుల్లో గెలిచి కెనడాతో మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. మిగిలిన అన్ని జట్లపైనా టీమిండియా తిరుగులేని విజయాలను నమోదు చేసుకొంది. టి20 మెగా టోర్నీ బార్బడోస్‌లోని కెన్సింగ్ టన్ ఓవల్‌లో భారత్షదక్షిణాఫ్రికా జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరగనుంది. దక్షిణాఫ్రికా జట్టు ఆఫ్ఘనిస్తాన్‌ను ఓడించి ఫైనల్ చేరుకోగా%ా% భారతజట్టు 68పరుగుల తేడాతో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్‌ను చిత్తుచేసి టీమిండియా ఫైనల్‌కు దూసుకొచ్చింది. అమెరికావెస్టిండీస్ వేదికగా జరిగే ఈ టి20 ప్రపంచకప్ ఫైనల్‌కు ఓ ప్రత్యేకత ఉంది. క్రికెట్ చరిత్రలో దక్షిణాఫ్రికా జట్టు తొలిసారి ఓ ఐసిసి టోర్నీ ఫైనల్‌కు చేరడం ఇదే ప్రథమం. దక్షిణాఫ్రికా జట్టు గతంలో వన్డే, టి20 ప్రపంచకప్ సెమీస్‌వరకు చేరినా.. టైటిల్‌కు రెండడుగుల దూరంలో ఓడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అలాంటిది ఈసారి ఏకంగా కప్ చేజిక్కించుకోవాలని తహతహలాడుతోంది.

ఇక రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియా ఈ టోర్నీలో అప్రతిహాత విజయాలతో దూసుకెళ్లోంది. ఈ టోర్నమెంట్‌లో రోహిత్ సేన ఒక్క మ్యాచ్‌లోనూ ఓడిన దాఖలాలు లేవు. ఫైనల్‌కు చేరుకునే క్రమంలో భారతజట్టు లీగ్‌లో పాకిస్తాన్, సూపర్-8లో ఆస్ట్రేలియా, సెమీస్‌లో ఇంగ్లండ్ జట్లను ఓడించి ఫైనల్‌కు చేరింది. టీమిండియా ఆటగాళ్లు ఆడుతున్న తీరు చూస్తే ఏ జట్టయినా సరే టైటిల్‌పై ఆశలు వదులుకోవాల్సిందే.

**17ఏళ్ల కల సాకారమయ్యేనా..? :** ధోనీ సారథ్యంలోని టీమిండియా 2007లో తొలిసారి టి20 ప్రపంచకప్ విజేతగా నిలిచింది. 2014లో ఫైనల్‌కు చేరినా.. శ్రీలంక చేతిలో ఓడి రన్నరప్‌కే పరిమితమైంది. ఆ తర్వాత 2016, 2022లలో సెమీస్ వరకు చేరింది. మొత్తం 8 టి20 ప్రపంచకప్ టోర్నీల్లో నాలుగుసార్లు టీమిండియా రౌండ్2కే పరిమితమైంది. ఇప్పుడు మరోసారి టైటిల్ గెలిచే సువర్ణావకాశం టీమిండియా ముందు నిలిచింది. టి20 ప్రపంచకప్‌ను వెస్టిండీస్, ఇంగ్లండ్ జట్లు రెండేసి సార్లు చేజిక్కించుకోగా.. పాకిస్తాన్, శ్రీలంక, ఆస్ట్రేలియా, ఇండియా ఒక్కోసారి టైటిల్‌ను ముద్దాడాయి.

**హోరాహోరీ పోరు తప్పదు :** టి20 ప్రపంచ కప్ తొమ్మిదో సీజన్‌లో భారత్, దక్షిణాఫ్రికాలది అజేయ ప్రస్థానం. ఒకరకంగా ఇది ఐసీసీ టోర్నీల చరిత్రలో ఇదొక కొత్త అధ్యాయమనే చెప్పాలి. ఈ మెగా టోర్నీలో ఫేవరెట్ ట్యాగ్‌ను నిలబెట్టుకుంటూ టాప్ షోతో ప్రత్యర్థులను వణికించాయి. రెండు జట్లలో కామన్ పాయింట్ ఏమంటే.. బౌలర్లు అద్భుతంగా రాణిస్తున్నారు.

**సెమీస్‌లో సునాయాసంగా :** సెమీస్‌కు చేరిన భారత్, దక్షిణాఫ్రికా జట్లు సునాయాసంగా విజయాలను నమోదు చేసుకున్నాయి. ఆఫ్ఘనిస్తాన్‌పై దక్షిణాఫ్రికా జట్టు 9వికెట్ల తేడాతో ఘన విజయం సాధించగా.. ఇంగ్లండ్‌పై 68పరుగుల తేడాతో టీమిండియా భారీ విజయాన్ని సొంతం చేసుకొంది. ఫైనల్‌కు చేరిన ఇరుజట్లు ఈ టోర్నమెంట్ చరిత్రలోనే తొలిసారి ఓటమి ఎరుగక ఫైనల్‌కు దూసుకొచ్చాయి.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com